# విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 13 నవంబరు 2024 8 పేజీలు


# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కమిషనర్‌కు వినతి**

**విశాలాంధ్ర - కాకినాడ :** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాకినాడ కార్పొరేషన్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు.

ముందుగా కాకినాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ఎదుట కార్మికుల సమస్యల తక్షణమే పరిష్కరించాలని, బకాయి జీతాలు చెల్లించాలని, అధికారుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులకు బిల్లులు సకాలంలో పెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, బిల్లులు సకాలంలో పెట్టలేకపోవడం వల్ల పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సక్రమంగా అమలు కావడం లేదని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన ఏ కమిషనర్తైనా ఎంప్లాయిస్ లతో మీటింగులు నిర్వహించి సమాచారాలు తెలుసుకుంటారని, కానీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై స్పందించడంలో స్పందన కరువైంద న్నారు. కార్పొరేషన్‌లో పనిచేసేందుకు పనిముట్లు కొరత వల్ల పని కుంటుపడు తుందని, డబ్బాలు, కొంకులు, పారలు, చీపుర్లు కరువయ్యాయని, కార్పొరేషన్ నిధులతో కొనుగోలు చేసి పనిముట్లు కొరత తీర్చాలని ఆయన అన్నారు. విజయవాడలో వరద, తుఫాన్ కారణంగా కాకినాడ నుండి వెళ్లిన శానిటేషన్ చేసిన కార్మికులకు రెండు జతల బట్టలు తక్షణమే మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బొబ్బిలి సత్యనారాయణ, సింగంపల్లి రమణ, బంగారు రాజేష్, ధనాల శ్రీనివాస్, బొబ్బిలి ఈశ్వరరావు, ముద్దాడ కృష్ణ, నిమ్మకాయల ఈశ్వరరావు, బంగారు హరికృష్ణ తదితర సర్కిల్ లీడర్లు పాల్గొన్నారు.

# పది నెలలకే శిథిలం

- రూ.90 లక్షలతో వేసిన రోడ్లకు తూట్లు
- పట్టించుకోని అధికారులు
- అధికారులు, కాంట్రాక్టర్ల నిర్వాకం... ప్రజలకు శాపం

**విశాలాంధ్ర-పెనుమంట్ర:** ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా రూ.90 లక్షలతో నిర్మించిన ఆ రోడ్లు కొద్దికాలంలోనే పాడై పోయాయి. చిన్న గోతులతో మొదలై క్రమక్రమంగా పెద్ద పెద్ద గుంతలుగా మారుతున్నాయి. పనుల్లో నాణ్యత లేకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపణలు ▶మిగతా 2లో..

# ధాన్యం కొనుగోలు చేయండి

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**విశాలాంధ్ర -భీమవరం:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతు ఎంపిక చేసుకున్న మిల్లుల్లో ధాన్యాన్ని అమ్మడానికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ జెసి ఛాంబర్లో జిల్లా ధాన్యం సేకరణ కమిటీ సభ్యులతో ధాన్యం కొనుగోలుపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అన్నారు. రైతు ఎంపిక చేసుకున్న మిల్లుకు ధాన్యాన్ని పంపే వెసులు బాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందున, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యంతో మిల్లు వద్దకు వచ్చిన వాహనాలను తక్కువ సమయంలో దిగుమతి చేసి పంపే ▶మిగతా 2లో..

# మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించాలి

**కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**విశాలాంధ్ర -భీమవరం:** మహిళా వ్యవసాయ వ్యాపారవేత్తలకు అండగా నిలిచేందుకు గ్రామీణ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామీణ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై జిల్లాలో వివిధ చిన్న ▶మిగతా 2లో..

ఇళ్ల స్థలం లేని నిరుపేదలు

# 18న సచివాలయాలకు తరలిరండి

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**

**విశాలాంధ్ర - కాకినాడ, పిఠాపురం :** గత ప్రభుత్వంలో ఇళ్లపట్టాలు ఇచ్చి స్థలం చూపించకుండా లేకుంటే ఇళ్ల స్థలం ఉన్నా కట్టుకోలేని నిరుపేదలందరూ, ఇల్లు లేని పేదలందరూ ఈ నెల 18న ఆయా వార్డు సచివాలయాల వద్దకు రావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా జగ్గయ్య చెరువు రథల పేట ఇందిరా నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ప్రజల వద్ద నుండి అర్జీలు వ్రాశారు. మున్సిపల్ కార్మికులు జట్ల కార్మికులు వద్ద నుండి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి కె. బోడకొండ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామీణ ▶మిగతా 2లో..

# పొంచి ఉన్న ప్రమాదాలు

- ప్రమాదకరంగా లోలెవెల్ కాజ్‌వేలు
- పట్టించుకోని అధికారులు

**విశాలాంధ్ర- నూజివీడుటౌన్:** ఏళ్ల తరబడి కాజ్‌వేల రూపంలో ప్రమాదాలు పొంచి ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారని వాహన చోదకులు విమర్శిస్తున్నారు. నూజివీడు మండల పరిధిలో పలు గ్రామాల్లో ఆర్ అండ్ బి, జిల్లా పరిషత్ రహదారుల వెంబడి రామిలేరు, వాగులు, పంట కాలువలు రహదారులను క్రాస్ చేసుకుంటూ వెళ్లే చోట్ల దశాబ్దాలకు పూర్వం లోలెవెల్ కాజ్‌వేలు నిర్మించారు. కాజ్‌వేకు ఇరువైపులా నిర్మించిన రెయిలింగ్ లు కాలక్రమేణా శిథిలమయ్యాయి.ప్రస్తుతం ఏ రోడ్ లెవెల్ కాజ్వేలపై రెయిలింగ్‌లు లేవు.రామిలేరు వెంబడి నూజివీడు మండల పరిధిలోని మీర్జాపురం,మోర్సపూడి, జంగం గూడెం,దేవరగుంట, పోతిరెడ్డిపల్లి, దంతుల వారిగూడెం,తదితర గ్రామాల్లో కాజ్‌వేలకు రెయిలింగ్ లేక పోవడం చేత మార్జిన్ తెలియక వాహన చోదకులు ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల సంభవించిన వరదల కారణంగా రెయిలింగ్ లు లేక వరద నీరు కాజ్వేల పైనుండి ప్రవహించడం వల్ల రోడ్ల మార్జిన్ తెలియక ప్రజలు ఇబ్బందికి గురయ్యారు. మండల వ్యాప్తంగా పలు వాగుల పైన నిర్మించిన రెయిలింగ్‌లు ప్రమాదకరంగా ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే మేల్కొని లో లెవెల్ కాజ్వేలపై రెయిలింగ్లు ఏర్పాటు చేసి వాహన చోదకుల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# పరిశోధనా ఫలితాలు రైతులకు చేరాలి

**కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**విశాలాంధ్ర - పెదవేగి :** పరిశోధనశాలల్లోని ఫలితాలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరి వినియోగించినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. పెదవేగిలోని ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్ డైరెక్టర్, శాస్త్రవేత్తలతో మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగులో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల ఫలితాలు రైతులకు చేరితేనే ప్రయోజనం ఉంటుందని, ఆయిల్ పామ్ ఉత్పాదకత పెంచేందుకు ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్ డైరెక్టర్ డా. కంచర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల 29 వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ పంట సాగవుతుండగా,ఏలూరు జిల్లాలో 80 వేల హెక్టార్ల వరకు ఆయిల్ పామ్ సాగవుతుంద న్నారు. ఆయిల్ పామ్ పంటలో వంట నూనె కాక అనంతరం వ్యర్థాల నుండి ఎన్నో ఉత్పత్తులు చేయవచ్చన్నారు.వీటిపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం కలెక్టర్ ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్ లోని టిష్యు కల్చర్ ల్యాబ్, మ్యూజియం లను సందర్శించారు. కలెక్టర్ వెంట ఆయిల్ పామ్ ఐకార్ సెంటర్ శాస్త్రవేత్తలు డాక్టర్లు ఎం.వి. ప్రసాద్, .కె.మనోరమ, కె.రామ చంద్రుడు, .జి. రవిచంద్రన్, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవి కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## 22వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- కుక్కునూరు: భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 6,7,8 తేదీల్లో డిల్లీలో జరగనున్న జాతీయ మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని శ్యామల కోరారు.

## కలెక్టర్ల బృందం ఫీల్డ్ స్టడీ

విశాలాంధ్ర-కాళ్ళ : ఫీల్డ్ స్టడీ అండ్ రీఛార్జ్ ప్రోగ్రాంలో భాగంగా మండలంలోని ప్రాతాళ్ళ మెరక గ్రామంను ముస్సోరి నుండి వచ్చిన ట్రైని కలెక్టర్ల బృందం సందర్శించారు. గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రం పరిశీలించి అక్కడ ప్రజలకు జరుగుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో కాలినడకన తిరుగుతూ ప్రజలతో మమేకమై వారి జీవనశైలి,ఆచార వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు.త్రాగునీటి వివరాలను ఏఈ శ్రీనివాసుని అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా లోన్ తీసుకుంటున్న డబ్బును ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అని మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రూపాలి సూరానా,ఐ.ఆర్.ఎస్(ఐటి),భగత్ శ్యామల్ కళ్యాణ్ రావు,ఐ.ఏ.ఎస్,శ్రీకృష్ణ, లక్ష్మణ్,ఆనంద్ ఐ.ఎఫ్.ఎస్, కాత్యాయని సింగ్,వీరికి గైడ్ చేయడానికి ఎంపీడీవోలు, ప్రేమ అన్విత,స్వాతి, ఆర్డిఓ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, బి.అరుణశ్రీ, డిపిఓసర్పంచ్ కంతేటి ఉష,శ్రీనివాసరాజు, సుబ్బరాజు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకంపై శిక్షణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా జిల్లాలో బాల్యవివాహ నిషేధం గురించి బాల్య వివాహాల్ని నిర్మూలించడం కోసం నోడల్ డిపార్టుమెంటు అధికారి, ప్రాజెక్టు డైరెక్టర్ కె. పద్మావతి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని బాల్యవివాహ నిషేధ అధికారులుగా నియమింపబడిన మండల విద్యాశాఖ అధికారులందరికీ వారి పాత్రల పైన శిక్షణ కార్యక్రమాన్ని, అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. దీనిలో ముఖ్యంగా బాల్యవివాహాల పట్ల ఏపిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసిన జీవో 31,39 ప్రకారము బాల్యవివాహాన్ని నిషేధించడంలో వారు పాటించవలసిన నియమ నిబంధనలు, చట్టపరమైన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్. సూర్య చక్రవేణి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా బాలిక అభివృద్ధి అధికారి నజియా సుల్తానా, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ ఎడ్యుకేషన్ డిపార్టెంట్ ఏడీ షరీఫ్ 28 మండలాల్లో ఉండే మండల విద్యాశాఖ అధికారులు 1, 2 ఇతర అధికారులు పాలొన్నారు.

## కొనుగోలు చేయండి (1వ పేజీ తరువాయి)

విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి కమిటీలు నిత్యం రైతులకు సేవలు అందించాలని తెలిపారు. ధాన్యం విక్రయాలలో ఏదైనా సమస్య ఎదురైతే రైతు సేవా కేంద్రాలను మండస్థాయి కమిటీలను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవా లన్నారు. రైతులకు ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నెం.8121676653 నందు సంప్రదించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ టి.శివరాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు, జిల్లా రవాణా శాఖ అధికారి పి.ఉమామహేశ్వరరావు, ఏ.ఎస్ ఓ శివ శంకర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్, డిస్టిక్ ప్యాడి పొక్యూర్మెంట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను కలవరపెడుతున్న వాతావరణం

విశాలాంధ్ర- పాలకోడేరు : ప్రస్తుతం వాతావరణంలో నెలకొన్న మార్పులతో మండలంలో అక్కడక్కడ తేలికపాటి చిరుజల్లులు పడటంతో అన్నదాతలు కలవర పడుతున్నారు. సరిగ్గా పంట చేతికి అందే సమయానికి నేలపాలు అవుతుందేమో అని బెంబేలెత్తిపోతున్నారు. వాతావరణ శాఖ కూడా ఈ రెండు మూడు రోజుల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలియజేయడంతో అన్నదాతలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా ఈ ఖరీఫ్ సీజన్లో మండల వ్యాప్తంగా 10,500 ఎకరాలలో వరి సాగు చేయగా ప్రస్తుతం వరి కోత దశకు రావడంతో ఏ క్షణాన వాతావరణ మార్పు వలన అకాల వర్షాలు సంభవిస్తే తమ కష్టం నీటిపాలు అవుతుతుందేమో నని రైతన్నలు ఆందోళన చెందు తున్నారు. వాతావరణ మార్పుల గురించి మండల వ్యవ సాయ అధికారి వి నారాయణరావు ఫోన్లో సంప్రదించగా ఇప్పటి వరకు మండలంలో గరగ పర్రు గ్రామానికి సంబం ధించి 30 ఎకరాలలో వరి కోతలు జరిగాయని, ఇంకా చాలా గ్రామాలలో వరి కోతలు ప్రారంభించ డానికి రైతులు సిద్ధంగా ఉన్నారన్నారు. వాతావరణం అనుకూలించినప్పుడే పంట చేల ను కోయడం మంచిదని, ఈ విషయాన్ని రైతులంతా గమనించాలని అన్నారు.

## ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : వివిధ కారణాలతో నేరాలు చేసి జైలుకొచ్చే ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగితే శిక్షాకాలం తగ్గే అవకాశం ఉందని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ఏలూరు జిల్లా జైల్ లో సెక్యూరిటీ రివ్యూ మీటింగ్ నేపథ్యంలో మంగళవారం ఎస్పీ కిషోర్ సందర్శించారు. జిల్లా జైలుకు చేరుకున్న ఎస్పీకి ముందుగా జిల్లా జైల్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ముందుగా ఎస్పీ జిల్లా జైలులో ముద్దాయి లకు కల్పిస్తున్న సౌకర్యాలను గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఖైదీలతో మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, నేరాలు చేసి జైల్లో ఉంటే దాని ప్రభావం మీ కుటుంబాలపై పడుతుందన్నారు. మంచి నడవడికతో జైలు నుంచి బయటకు వచ్చినటువంటి వారికి జీవనోపాధి కోసం పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ సిహెచ్ఆర్వి.స్వామి, ఏఆర్ డిఎస్పీ శ్రీహరి, జైలర్ కే.వెంకట రెడ్డి, జైలర్ కే.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సహించాలి (1వ పేజీ తరువాయి)

తరహా పరిశ్రమల వ్యవస్థాపకులను ప్రోత్సహించే దిశగా అందించే సాయంపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది, ఎరుకల కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. జిల్లాలో సుమారు 3.10 కోట్ల ఎస్.హెచ్.జి మహిళలు సుమారు రూ.3 వేల కోట్ల రూపాయల రుణాలను పొందుతున్నారని, వాటిని అభివృద్ధి ఆధారిత కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టి భాగస్వాములుగా ఉంచేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొంతమంది మహిళలు కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమల్లో భాగస్వామ్యులుగా ఉన్నారని, ప్రధానంగా జిల్లాలో లేసు అల్లికలు, పిండి వంటలు, పచ్చళ్ళు తయారీ, నరసాపురం, భీమవరం, మొగల్తూరు, యలమంచిలి మండలాలకు చెందిన కొంతమంది మత్స్యకార మహిళలు ఐస్ బాక్సుల ద్వారా పచ్చి చేపల వ్యాపారం తదితరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళ రైతులను ప్రోత్సహించే దిశగా డ్రోన్ టెక్నాలజీని అందుబాటులోనికి తీసుకువచ్చామన్నారు. సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్ ఎస్ ఎస్ వేణుగోపాల్, గ్రామీణ్ ఫౌండేషన్ సీఈఓ భారతి, సిపిఓ అరిందం, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్, జిల్లా మేనేజర్ సయ్యద్ ఆసియా పాల్గొన్నారు.

## తరలిరండి (1వ పేజీ తరువాయి)

ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పారని ఈ నేపథ్యంలో ఇల్లు లేని పేదలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చారు కానీ ఇళ్ల స్థలం చూపించలేదని వారందరూ సీపీఐ చేపడుతున్న అర్జీలు స్వీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధు, బోడకొండ కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామకృష్ణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అప్పారావు, సూర్యరావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలం (1వ పేజీ తరువాయి)

వెల్లువెత్తుతున్నాయి. పెనుమంట్ర మండలం మల్లిపూడి-కావలిపురం మధ్య రహదారి అత్యంత అధ్వానంగా మారడంతో అభివృద్ధి చేసేందుకు ఎన్నికల ముందు పూనుకున్నారు. పనులకు ఈ ఏడాది ఫిబ్రవరి 12 న అప్పటి స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు శంకుస్థాపన చేశారు. వెంటనే పనులు చేపట్టారు. పది నెలల కాలంలోనే పాడవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి ప్రయాణికులను, వాహనదారులను ఆశ్చర్య చకితులను చేస్తున్నది. చేపట్టిన ఏడు నెలలకే శిథిలావస్థకు చేరుకోవడంతో మూణ్ణాళ్ల ముచ్చటుగా మారింది. మల్లిపూడి సీసీ రోడ్డు శివారులోని బీటీ రోడ్డు పూర్తిగా పాడైంది. మల్లిపూడి చివరి ప్రాంతం, సోమరాజు ఇల్లింద్రపర్రు, కావలిపురం వద్ద సైతం రహదారి దెబ్బతింటున్నది. ఇక రహదారి నిర్మాణం చేసే బెర్మలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు అవకాశంగా మారింది. ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు తప్పుకోవడానికి అవకాశం ఉండట్లేదు. సోమరాజు ఇంద్రపరులో రహదారి అంచులు మరీ దారుణంగా ఉండడంతో తీవ్ర సమస్యగా మారింది. రహదారి నిర్మాణంలో నాణ్యత లోపాలు పాటించకున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ రహదారి నాణ్యతా ప్రమాణాలపై పరిశీలన చేయించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. స్థానిక ఆర్ అండ్ బి ఏ.ఈ వివరణ కోరగా ఫోన్ కాల్ కి అందుబాటులో దొరకలేదు.

## ఆరోగ్యాన్ని పరిరక్షించే పంటల పైపు రైతులు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నికోటిన్ వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉండే వ్యవసాయ పంటలు పండించడానికి రైతులు ముందుకు రావాలని వ్యవసాయ శాఖ జేడి అబీబ్ భాష తెలిపారు. టి.సి.హెచ్.ఆర్ పాలెం లో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఈయన రైతులకు పలు సూచనలు చేశారు. పొగాకు పంటను పూర్తిగా నిషేధించాలని రైతులను కోరారు. క్యాన్సర్ వ్యాధి ప్రబలుతుండటంతో మానవాళిని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దీనిలో భాగంగా డ్రగ్స్ కు సంబంధించిన పంటలను పూర్తిగా నిషేధించాలని కోరారు. భవిష్యత్తులో మొక్కజొన్న పంటకు డిమాండ్ అధికంగా ఉంటుందని ఈ పంటను అధిక మొత్తంలో పండించేందుకు రైతులు ఆసక్తి చూపాలని కోరారు. రానున్న రోజుల్లో మొక్కజొన్న పంటకు అధిక ధర వస్తుందని అన్నారు.సీడు మొక్కజొన్న పండించే రైతులంతా కంపెనీల నుంచి ఒప్పంద పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. లింగపాలెం మండలంలో ధాన్యం కొనుగోలుకు 10 కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని ఈ కేంద్రాలలో 50వేల సంచులు అందుబాటులో ఉంచామని తెలిపారు.రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నాగ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, పశు వైద్యాధికారి మహేష్, ఉద్యానశాఖ అధికారి సఫియా ఫర్హీన్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారాయుడుకు అభినందనలు



విశాలాంధ్ర-పెంటపాడు : కాపు జాతి ముద్దుబిడ్డ కొత్తపల్లి సుబ్బారాయుడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించిన సందర్భంగా పలువురు సుబ్బారాయుడును కలిసి అభినందనలు తెలియజేశారు. తాడేపల్లిగూడెం పట్టణ కాపునాడు అధ్యక్షులు మాకా శ్రీనివాసరావు, పెంటపాడు మండల కాపునాడు అధ్యక్షులు బుద్దన బాబులు, కాపు పెద్దలు అడ్డగర్ల దాసుమూర్తి, తదితర కాపు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి అభినందనలు తెలియజేశారు.

## చేతి పంపు ఏర్పాటు చేసిన కో-ఆప్షన్ సభ్యుడు

విశాలాంధ్ర-ముదినేపల్లి : ముదినేపల్లి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాబక్షు చేతి పంపును ఏర్పాటు చేశారు. ముదినేపల్లి మసీదు సమీపంలో పోలరాజ్ కాలువ గట్టు ఇళ్ల మధ్య ఏర్పాటు చేశారు. ఇంతకుముందు జడ్పీ స్కూల్ ప్రధాన రహదారి చెంతన, రంగాపురం స్కూలు సమీపంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ పంపులు ఏర్పాటు చేయడం పై స్థానికులు అల్లాబక్షుని అభినందం చారు. ఈ కార్యక్రమంలో దండుబోయిన నాని, షేక్ బాషా, ముదినేపల్లి మసీద్ అఫీసాబ్, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, PENMETSA VENKATA SITARAMA PRASADA RAJU (New Name), S/O RAMACHANDRA RAJU, Previously Called PENUMATSA PRASAD RAJU (Old Name), Resident of D.No:27-17-55/11A, Flat No.303, Lotus Regency, T V Tower Road, ASR Nagar, Bhimavaram, W.GDt- 534202, Andhrapradesh. I have changed my name from PENUMATSA PRASAD RAJU (Old Name) To PENMETSA VENKATA SITARAMA PRASADA RAJU (New Name) for all practical purposes

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోండి

**విశాలాంధ్ర -నూజివీడు :** ముసునూరు మండలం గోగులంపాడులో ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు చెన్ను రాజారావు కుటుంబానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు మంగళవారం నూజివీడు ఆర్డీవో వాణిని

కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో మనోవేదనకు గురై కౌలు రైతు రాజారావు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మనోధైర్యం చేశారు.. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహా, చలసాని నరేంద్ర, బొప్పుడి రాంబాబు, ఏఐటియుసి నాయకులు చాట్ల పుల్లారావు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలు నిలబెట్టుకోవాలి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని, సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో సీపీఐ కార్యాలయం వద్ద మండల నాయకుల సమావేశం

వెలగల రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు భూమి, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల భూమి ఇవ్వాలని తెలిపారు. పేద ప్రజలు గృహాలు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు. రేషన్ కార్డు లేక అనేకమంది పలు ఇబ్బందులకు గురవుతున్నారని, రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్. కే. బాజీ, మహిళ నాయకురాలు ఎల్లిబోయిన లక్ష్మి, షేక్ సైదాని, చెక్కిరెడ్డి సోమరాజు, చల్లా బాబురావు పాల్గొన్నారు.

## 14న జాతీయ సదస్సు

**విశాలాంధ్ర- నూజివీడు:** నవంబర్ 14 న జాతీయ మెటలర్జీ దినోత్సవం సందర్భంగా నూజివీడు ట్రిపుల్ ఐటీలోని మెటలర్జీ - మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ మెటలర్జీ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు త్రిబుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ తెలిపారు. మెటలర్జి విభాగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్తలు, ఇండస్ట్రీస్ లో డైరెక్టర్ స్థాయి వ్యక్తులను ఆహ్వానిస్తూ, "నేషనల్ సింపోజియం ఆన్ మెటలర్జి, మెటీరియల్స్,- మ్యాను ఫ్యాక్చరింగ్" పేరుతో జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నార న్నారు. ఈ జాతీయ సదస్సుకు నిట్ వరంగల్ మెటలర్జి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కిశోర్ బాబు, జేఎన్టీయూ విజయనగరం మెటలర్జి విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జి. స్వామి నాయుడు, కుశలవ ఇంటర్నేషనల్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వై. గోపాల్ రావు, శారదా మెటల్స్ - ఎల్లాయ్స్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ శారదా వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్ ను ట్రిపుల్ ఐటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణరావు, డీన్ ఎన్. రత్నాకర్, మెటలర్జి విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వీరశ్రీను, శివ, శివకుమార్, మధుసూదన్ తదితరులు ఆవిష్కరించారు.

## దాతృత్వానికి మారుపేరు మూర్తిరాజు

**విశాలాంధ్ర -భీమవరం:** విద్యా దాత, గాంధేయ వాది, మాజీ మంత్రి, సర్వోదయ నాయకులు చింతలపాటి సీతారామ చంద్ర వరప్రసాద్ మూర్తిరాజు వర్ధంతిని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డ వంతెన వద్ద మూర్తిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామరాజు సేవా సమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, కార్యదర్శి చెరుకువాడ సుబ్రహ్మణ్య రాజు, ఆనంద ఫౌండేషన్ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, ఎఎంసి మాజీ చైర్మన్ ఏఎస్ రాజు మాట్లాడుతూ మూర్తిరాజు విద్యా సేవలు అద్వితీయమని, ఆయన మార్గాన్ని అనుసరిం

చాలని అన్నారు. మూర్తిరాజు తన యావదాస్తిని విద్యాలయాలకు వెచ్చించి జిల్లాలోనే 68 విద్యా సంస్థలను స్థాపించారని వారు కొనియాడారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, భూపతిరాజు సత్యనారాయణ రాజు, వేగేశ్న రంగరాజు, రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో జనసేన నేతలకు సముచిత స్థానం

### ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నాయుడును అభినందించిన నేతలు

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న జనసేన నేతలకు సముచిత స్థానం లభిస్తూ పలు పదవులు దక్కడంతో వారి ఆనందానికి అవధులు లేవు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి వెన్నుదన్నుగా నిలిచిన పలువురు నేతలకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆశించిన అసెంబ్లీ అభ్యర్థి స్థానాలు దక్కకపోయిన ప్పటికీ ఈ నెల 9వ తేదీన సీఎం చంద్రబాబు ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో 9 మంది జనసేన నేతలకు గుర్తింపు లభించడంతో అసంతృప్తిగా ఉన్న నేతలను సంతృప్తి పరిచినట్లయ్యింది. వాస్తవానికి ఏలూరు నియోజకవర్గం అసెంబ్లీ స్థానం జనసేన నాయకుడిగా ఉన్న రెడ్డి అప్పల నాయుడుకి దక్కుతుందని ప్రచారం జరిగిన ప్పటికీ కూటమి అభ్యర్థిగా బడేటి చంటిని టిడిపి అధిష్టానం ప్రకటించడంతో అప్పలనాయుడు ఒకింత అసంతృప్తికి లోనయ్యారు. అదే సమయంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకొని భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుం దని అప్పలనాయుడుకి హామీ ఇవ్వడంతో ఆ మేరకు అప్పల నాయుడు కూటమి నేతలతో సంధి మార్గంలో పయనించారు. ఈ తరుణంలో గత రెండు నెలల క్రితం తొలిసారి ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల జాబితాలో రెడ్డి అప్పల నాయుడుకు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా

పదవి లభిస్తుందని అందరూ ఊహించారు. ఆ జాబితాలో కొందరికి మాత్రమే చోటు దక్కడంతో రెండో జాబితా కోసం ఎదురు చూస్తూ వచ్చారు. అనుకున్న ప్రకారమే ఈ నెల తొమ్మిదో తేదీన రెండవ దశ నామినేటెడ్ పోస్టులు జాబితాను ప్రభుత్వం ప్రకటిస్తూ అందులో విజయవాడ రీజియన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌గా రెడ్డి అప్పలనాయుడును నియమించింది. ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం గెలుపుకు చేసిన కృషి కారణంగానే ఆ పార్టీ నేతలకు నామినేటెడ్ పదవుల్లో గుర్తింపు లభించిందనేది తేటతెల్లమవుతుంది. అయితే జిల్లాలో పలు నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో అంతర్యుద్ధం కొనసాగు తూనే ఉంది. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టులతో ప్రజల ముందుకు రానున్న జనసేన నేతలతో టిడిపి ఎమ్మెల్యేలు ఏ మేరకు కలిసి ప్రయాణం చేస్తారనేది వేచి చూడాల్సిందే. పలువురు ప్రముఖులు రెడ్డి అప్పల నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకేలతో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## సమాజ సేవలో భాగస్వామ్యం

**విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు :** ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు సమాజానికి అవసరమైన ప్రతి సేవలోను న్యాయ సేవాధికార సంస్థలు భాగస్వామ్యం అవుతాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో స్థానిక దొండపాడులోని పరివర్తన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించి, బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను సరఫరా



చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు గుర్తించి, వాటికి తక్షణ చికిత్స అందించడం అవసరమని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు సమాజానికి అవసరమైన ప్రతి సేవలోను భాగస్వామ్యం అవుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెూమ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అంకెల గారడీ బడ్జెట్

**విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం:** కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాన్య మానవుడికి ఉపయోగకరంగా లేదని తాడేపల్లి గూడెం పట్టణ సీపీఐ కార్యదర్శి మండల నాగేశ్వరరావు అన్నారు. మంగళ వారం ఆయన విశాలాంధ్రతో మాట్లా డుతూ విపరీతంగా పెరిగిన ధరలతో సామాన్యులు, పేద ప్రజలు విలవిలలాడిపోతూ ఉంటే కనీసం ధరల ఊసే ఎత్తకుండా ప్రభుత్వం మౌనం పాటిస్తోందని అన్నారు.

వెనుకబడిన తరగతుల జనాభాకు ఏమాత్రం సరిపోని అరకొర కేటాయింపులు చేసి ఎన్నికల హామీలు నీరుగార్చేసి మోసం చేశారన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ సబ్ ప్లాన్ ఊసే ఎత్తలేదన్నారు. వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛను ఇస్తామన్న హామీ ఊసే లేదన్నారు. ఆదరణ పథకం అమలు, బీసీలకు ఇచ్చే స్వయం ఉపాధి రుణాల ప్రస్తావన లేదన్నారు.చేనేత కార్మికుల పవర్ లూమ్స్ కు,రజకుల లాండ్రి షాపులకు, నాయీ బ్రాహ్మణుల క్షౌర శాలలు,స్వర్ణకారులు, ఈబీసీ వర్గాలకు ఇస్తామన్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్ స్పష్టత లేదన్నారు.వ్యవసాయ రంగానికి రూ.11 వేల కోట్లు చాలీచాలని నిధులు కేటాయించి రైతుల పంటల ఇన్సూరెన్స్, మేలురకం విత్తనాలు పంపిణీ,కౌలు రైతుల సంక్షేమం ప్రస్తావించకుండా దారుణంగా అవమానించారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలను కలుపుకుని నిరంతరం ఉద్యమాలను చేస్తామన్నారు.

## రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి

**విశాలాంధ్ర-కుక్కునూరు:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా నాయకులు మైసాక్షి వెంకటాచారి ప్రభుత్వాన్ని కోరారు. కుక్కునూరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మంగళవారం

ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ గిట్టుబాటు ధరతో పాటు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు,యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి అన్ని విధాలా ఆదుకొని ప్రతి రైతుకు రూ.20 వేల సహాయాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎమ్మార్వో రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.రాంబాబు, మడివి జోగేశ్, రవ్వ గంగరాజు, వరసా నరసింహారావు, కల్లూరి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి పండించిన రైతులలో ఆందోళన

**విశాలాంధ్ర-లింగపాలెం:** వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవటం, లింగపాలెం మండలంలోని కొన్ని ప్రాంతాలలో జల్లులు పడటంతో రైతులలో ఆందోళన నెలకొంది. మండలంలో కోతలకు వరి పంట సిద్ధంగా ఉంది. కొందరు రైతులు కోతలు మొదలు పెట్టారు. ఇటువంటి సమయంలో తుఫాను వల్ల వర్షం

పడితే చేతికొచ్చిన పంట నీటి పాలవుతుందని ఆందోళన చెందుతున్నారు. మండలంలో ఈ ఏడాది అత్యధిక వర్షపాతం నమోదయ్యింది.చెరువులన్నీ నీటితో నిండిఉన్నాయి. చెరువు ఆయకట్టులో ఉన్న కొన్ని వరి పొలాలు నీటితోనే ఉన్నాయి.చెరువులలో ఉన్న నీటి తేమ పంట భూముల్లోకి వెళ్ళటంతో నీరు నిల్వ ఉండి కోతలకు సిద్ధమైనా కోయలేక పోతున్నారు. దీంతోనే ఇబ్బంది పడుతున్న రైతులు తుఫాను హెచ్చరికలు రావటంతో ఆందోళన చెందుతున్నారు.దీనికి తోడు అక్కడక్కడ జల్లులు పడటం కూడా మరింత ఆందోళనకు గురిచేస్తున్నది.ఈ ఏడాది అధిక వర్షాలను తట్టుకొని వరిని పండించడంలో రైతులు సక్సెస్ అయ్యారు.సజావుగా కోతలు జరిగితే ఆశాజనకమైన పరిస్థితులు ఉంటాయని ఆశపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వల్ల మెట్ట ప్రాంతంలో వరి పండించిన రైతులలో ఆందోళన ఎక్కువైంది.

## జాతీయ లోక్ అదాలత్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: డిసెంబర్ 14న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎం.ఎ.సోమశేఖర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్ లో పెండింగులో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బాకీ కేసులు, భార్యభర్తల తగాయిదా కేసులు, మనోవర్తి, గృహహింస కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, ఫైనాన్స్ కంపెనీ కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ మొండి బాకీ కేసులు తదితర కేసులన్నీ రాజీ చేసుకోవచ్చన్నారు. పోలీసు అధికారులు కక్షిదారులకు రాజీ ప్రాముఖ్యతను వివరించి జాతీయ లోక్ అదాలత్ పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

## చదువుకు అంధత్వం అడ్డుకాదు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : చదువుకు శరీరంలో ఉన్న అంధత్వం అడ్డు కాదని చెప్పడానికి నిదర్శనం దివ్యాంగ విద్యార్థులే నని మానవతా సంస్థ అధ్యక్షులు మాటూరి సుధీర్ పేర్కొన్నారు. మండల కేంద్రం కొయ్యలగూడెం పట్టణంలో తహసీల్దారు కార్యాలయం పక్కన ఉన్న భవిత దివ్యాంగుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో మూడు వేల రూపాయల విలువ గల పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కంభంపాటి సాయి కృష్ణ, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, ఎం. ఉమామహే శ్వరరావు, మట్టే .శ్రీను, నక్క బాబి, వి ఎస్ ఎస్ స్వామి, మందపాటి .రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

విశాలాంధ్ర - గణపవరం: శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేబుల్ టెన్నిస్ (ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ టోర్న మెంట్ నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ - ఆదికవి నన్నయ విశ్వవిద్యాల యాల సంయుక్త ఆధ్వర్యంలో టేబుల్ టెన్నిస్ (ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ టోర్న మెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యంగా విద్యార్థినులు చదువుతోపాటుగా క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసంపూడి సురేంద్ర కుమార్ రాజు, తోట శీను, ఆదిరెడ్డి సత్యనారాయణ వైస్ ప్రిన్సిపాల్ పి మధు రాజు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ చైతన్య, డాక్టర్ పి అక్కిరాజు డాక్టర్ జి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

SIR C R REDDY COLLEGE OF ENGINEERING
Vatluru, Eluru-534007, W.G.Dist., Phone : 08812 - 230840, 230565
(Approved by AICTE)

SPOT & MANAGEMENT QUOTA ADMISSION:-2024-25 M.TECH

Vacancies arised in the following branches of M.Tech due to non-reporting of candidates and subsequent institutional sliding as per APSCHE guidlines.

M.TECH - (COMPUTER SCIENCE & TECHNOLOGY, VLSI, POWER SYSTEMS & AUTOMATION, MACHINE DESIGN)

Institute SPOT ADMISSIONS will be held on 13.11.2024 ( Wednesday) at 10:00 AM. Interested candidates may attend with all original certificates. Tution fee is as per APHER& MC, and vacancies will be filled as per APSCHE guidelines.

PRINCIPAL


## హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

ఎస్సై నసీరుల్లా

విశాలాంధ్ర - ఉండి : ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని హెల్మెట్ రక్షణ కవచంలా పనిచేస్తుందని స్థానిక ఎస్సై నసీరుల్లా అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా 165 జాతీయ రహదారి ప్రక్కన కోట్ల ఫంక్షన్ హాల్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలుగు ప్రయోజనాలను యువకులకు వివరించారు. ఈ సందర్భంగా నసీరుల్లా మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి అని తాము శతవిధాల నెత్తి నోరు కొట్టుకుని వాహనదారులకు చెప్తున్నా వారు పెడచెవిని పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్ని అవగాహన కార్యక్రమాలు పెడుతున్న హెల్మెట్ ధరించే విషయంలో వాహనదారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించటం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు వాహనదారులు ఉన్నారు.

## సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట : ఎంపీ పుట్టా

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఇందులో భాగంగానే 2024-2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పతనం అంచుల్లోకి నెట్టిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పునరుజ్జీవం పోయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొ న్నారు. కీలకమైన నైపుణ్యాభివృద్ధి శాఖకు నిధులు కేటాయించడం వల్ల ఉద్యోగ ఉపాధి కల్పన మెరుగుపడుతుందని తెలిపారు. వ్యవసాయరంగం, జలవనరుల శాఖ, పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఇంధన రంగం, పర్యావరణ అటవీశాఖ, యువజన, పర్యాటక, సాంస్కృతిక, పోలీసు శాఖకు నిధుల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తమ ప్రభుత్వం తీర్చుకుంటుందని ఎంపీ స్పష్టం చేశారు.

## ఉద్యోగ లక్ష్యాల పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఏలూరు: సర్.సి.ఆర్.రెడ్డి కళాశాల ఎం.బి.ఏ., సి.ఐ.ఐ.ఈ., ఈ.డి.సి., ఐ.క్యూ.ఎ.సి. వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగ లక్ష్యాలు అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ ఎమ్.వి. రామప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు జీవన లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అందుకు అనుగు ణంగా వారు జ్ఞాన సముపార్జన, నైపుణ్య లక్షణాలు వృద్ధిచేసుకోవాలని సూచించారు. డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలు సంపాదించే రోజులు పోయాయని, అందువల్ల ప్రతీ విద్యార్థి కాలాను గుణంగా తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని, అందుకు సంబం ధించిన ఇంగ్లీష్ పరిజ్ఞానంపై పట్టు,వార్తా పత్రికలు చదివే అలవాటు,సాఫ్ట్ స్కిల్స్,కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవా లన్నారు. అనంతరం ముఖ్య అతిథి ఐన ప్రొఫెసర్ ఎమ్.వి. రామప్రసాద్ను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## యూత్ హాస్టల్స్ సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర -భీమవరం: యువతలో చైతన్యం నింపుతున్న యూత్ హాస్టల్స్ అసోసియేషన్ భీమవరం యూనిట్ సేవలు స్ఫూర్తిదాయకమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. డిసెంబర్ 15న జరుగనున్న యూత్ హాస్టల్స్ భీమవరం యూనిట్ కోరల్ జుబ్లీ లోగోను కేంద్ర మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు మాట్లాడుతూ మూడువేల మంది సభ్యులను కలిగిన భీమవరం యూనిట్ దక్షిణ భారత దేశంలోనే రెండవ అతి పెద్ద యూనిట్ గా గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు చిలుకూరి నరసింహరాజు, యూనిట్ చైర్మన్ మట్లపూడి సత్యనారాయణ, కార్యదర్శి నందమూరి రాజేష్, చెరుకువాడ రంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఉండి : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఉండి ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రమైన ఉండి జంగాల కాలనీలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గూడు, నీడ లేని అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు నింపే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇంటింటికి తిరిగి దరఖాస్తు నింపారు. ఈ సందర్భంగా వెంకట్రావు సన్నపాల శ్రీను మాట్లాడుతూ సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల తలరాత మారలేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు కావస్తున్న ఇళ్ల స్థలాలు ఊసే తీసుకురాకపోవటం దారుణం అన్నారు. ఈనెల 18వ తేదీన వార్డు, గ్రామ, మండల, కేంద్రాలలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ మహా ధర్నా లో పేదలు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉండి ఏరియా సమితి కార్యదర్శి తమ్మరాని శ్రీనివాసు ,శాఖ కార్యదర్శి వీరన్న పల్లి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: గ్రంథాలయ వారోత్సవాలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని గ్రంథాలయాల జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య అన్నారు. 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల గోడ పత్రికలను డిఇఓ కార్యాల యంలో మంగళ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సోపానాలని, జ్ఞాన జ్యోతులను అంది స్తాయని గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు-2 ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయని, విద్యార్థులు గ్రంథ పఠనం అలవర్చుకుని ముందుకు సాగాలన్నారు. శాఖ గ్రంథాలయ అధికారి యస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్స వాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, మహిళా సాధికారత తదితర కార్యక్రమాలు ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మిడ్ డే మీల్స్, సర్వ శిక్షా అబియాన్ జిల్లా కోఆర్డినేటర్స్ కె.శ్రీనివాస్, జె చిన్నయ్య గ్రంథాలయ సిబ్బంది, రీడర్స్ విజయ్ పాల్గొన్నారు .

## పంట నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పొగాకు పంటను నిర్ణీత కోట మేరకే పండిం చాలని పొగాకు బోర్డ్ రీజినల్ మేనేజర్ జి .ఎల్. కె. ప్రసాద్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం పొగాకు బోర్డు ఆవరణలో రైతులకు పొగాకు పంట నియంత్రణ పై వేలం కేంద్ర నిర్వహణ అధికారి ఎం. గ్రేస్ మార్గరేట్ ఆధ్వర్యంలో పంట నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి.ఎల్.కె ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పరిమితికి మించి పొగాకు పండిస్తే నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. చౌడు భూముల్లో, పల్లపు భూముల్లో, పొగాకు పండించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి ఎల్ ఎం. కొట్రేష్, పి ఎస్ ఎస్ కంపెనీ మేనేజర్ జె .రఘురాం, జి పి ఐ కంపెనీ బి. రవి, పొగాకు రైతు సంఘం అధ్యక్షులు కాకర్ల వివేకానంద, రైతులు పాల్గొన్నారు.

## మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ రూని రాణి ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ అధారిటీ అధికారి ప్రకాష్ బాబు ముఖ్యఅతిథిగా మహిళా విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సమావేశానికి హాజరు కాక ముందు సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రకాష్ బాబు వెళ్లి స్వయంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, స్వచ్ఛమైన ఆహారం అందించాలని ఆదేశించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ విభిన్న వృత్తి పనులు చేసుకొనే మహిళలకు విధాన్నే సమాధానం ఆవశ్యకతను గురించి తెలియ చేశారు. సీనియర్ అడ్వకేట్ పద్మావతి మహిళలు వారు పని చేస్తున్న ప్రదేశంలో వివిధ రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఉపయోగపడే హెల్ప్ లైన్ ఫోన్ నంబర్స్ , చట్టాలను గురించి వివరించారు. వి సుజాత అడ్వకేట్ మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింసల గురించి తెలిపారు. డిసిపిఓ రాజకుమార్ మహిళల హక్కులు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎమ్ భారతి, ఎస్ ఐ రామ్ కుమార్, ఏసిడిపిఓ శ్రీమతి పి వరలక్ష్మి సూపర్వైజర్స్ కే పెదలక్ష్మి, ఎమ్ వరలక్ష్మి, జీ ఇందిరా భారతి, డ్వాక్రా, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి సూర్య రమేష్ ఆధ్వర్యంలో ఏడీ ఏ మల్లికార్జున రావు, తహశీల్దార్ శ్రీనివాస మంగళవారం ప్రారంభించారు. అయి తే ఇప్పటికే ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మండల వ్యాప్తంగా సుమారు 40 శాతం సాంబా, ముదురు సాంబా, పి ఎల్ వంటి వరి వంగడాలను పచ్చి ధా న్యంగా రైతులు దళారులకు 1400 నుండి 1500 రూపాయలకు విక్రయించారు. ఇక నుండి నైనా ప్రభుత్వ అందిస్తున్న గిట్టుబాటు ధరకు రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు ద్వారా విక్రయించుకొని మద్దతు ధర పొందాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ వో, వి ఏ ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ వీరాబాబు మంగళవారం తెలిపారు. మామిడికుదురు మండలంలో ఈదరాడ గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద నుండి 13 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నాము. అలాగే తాటి పాక గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసు కుని ఆరు మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ వీరబాబు తెలిపారు. ఎస్ఐ సిహెచ్, ఎస్ రెడ్డి, కె రవితేజ, సిబ్బంది ఎంఎన్ మూర్తి, ఆర్ వర్మ పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక కోసం నిబంధనలు తప్పనిసరి

### రెవెన్యూ అధికారుల ఆదేశాలు

విశాలాంధ్ర - పెరవలి : ఉచిత ఇసుక తరలింపు నేపథ్యంలో అధిక చార్జీలను వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు, ట్రాక్టర్ యజమానులు వాపోతున్నారు. తీపర్రు ఇసుక ర్యాంపులలో ట్రాక్టర్లకు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ట్రాక్టర్ డ్రైవర్లు ఆరోపిస్తున్న తరుణంలో మంగళవారం తీపర్రు ర్యాంప్ పరిశీలించేందుకు తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, పెరవలి తహ సిల్దార్ అచ్యుత కుమారి, తణుకు తహసిల్దార్ వర్మ, పెరవలి డిప్యూటీ తహసీల్దార్ కే. సన్నిబాబు, తీపర్రు ఇసుక ర్యాంపును పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత ఇసుక తరలింపు నిమిత్తం ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఉచిత ఇసుక పొందాలనుకునే వారు సచివాలయాల వద్ద నుండి నిర్మాణ నిమిత్తం అనుమతి పత్రంతో ఎవరు అనుమతి లేకుండా లోడింగ్ నిమిత్తం తగుచార్జీలు చెల్లించి తీసుకు వెళ్ళవచ్చు అన్నారు. అనుమతి కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వీఆ ర్వోలు కే.రామకుమార్, నారాయణ, పి. భీమరాజు, సత్యనారాయణ, గణపతి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం : మండలంలోని కాల్దరిలో అగ్ని ప్రమాదానికి గురైన నాలుగు కుటుంబాల వారిని నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు మంగళవారం పరామర్శించి, క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం సర్పంచ్ అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, సింహాద్రి రామకృష్ణ, వీరమళ్ళ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-దేవరపల్లి : మండలంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం మరి అంత వేగవంతం చేస్తు న్నామని దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్ పేర్కొన్నారు. మంగళవారం దేవరపల్లిలో ఎన్టీ ఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లా డుతూ గోపాలపురం నియోజకవర్గంలో 80000 సభ్యత్వ నమోదు టార్గెట్ కాగా దేవర పల్లి మండలానికి 20 వేల సభ్యత్వ నమోదు టార్గెట్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దేవరపల్లి మండలంలో ఇప్పటివరకు 5000 సభ్యత నమోదు పూర్తి చేసామని మిగిలిన 15000 సభ్యత్వ నమోదు మరో 10 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. వంద రూపాయలు సభ్యత్వ నమోదు నిర్ణయించినట్టు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు వాక్యాలు రూపాయలు ఇన్సూరెన్స్‌తో పాటు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే తక్షణమే పదివేల రూపాయలు మట్టి ఖర్చులకు అందుతుందని ఆయన వెల్లడించారు. ఈనెల 14వ తేదీ గురువారం రోజున గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జన్మదిన సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు కాట్రు భీమరాజు ఒరుగంటి లక్ష్మీపతి రాజు పోలుమాటి రామ కృష్ణ ఒరుగంటి జగదీశ్ రాజు లక్క శ్రీను కవల శ్రీను కవల నాని, ఎర్రగొల్ల అంజి బాబు, ముళ్ళపూడి సందీప్, సూర్యచంద్రం, ఉప్పలూరి రాంబాబు, కొండపల్లి దొరయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలుడికి జనసేన సాయం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆపదలో ఉన్న వారిని జనసేన పార్టీ తక్షణం ఆదుకుంటుందని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు పేర్కొన్నారు. దేవరపల్లిలో కంటికి గాయమైన బాలుడు దాసుపల్లి ఏడుకొండలకు రూ.20 వేల మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆపదలో ఉన్న వారిని తక్షణం ఆదుకొంటామని అన్నారు. జనసేన నేతలు కార్యకర్తలు పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో పనిచేస్తున్నామని సువర్ణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంగరాజు, శివ నాగ ప్రసాద్, పసుపులేటి శివ నాగ ప్రసాద్, సమన్వయ కమిటీ సభ్యులు కంబాల సత్తిబాబు మాధవరపు వెంకటేశ్వరరావు జాజిమొగ్గల శ్రీనివాస్, సూరిశెట్టి బాలు దుగ్గిన లీలా కృష్ణ, గంగాధర్ నాయుడు, దాసరి శేషు ఆకుల వీర్రాజు, మడాల సుందర్ సింగ్, ఆకుల నాని జన సైనికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరులో వీధి కుక్కల దాడిలో మరణించిన వృద్ధుడి కుటుంబానికి గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు తోడుగా నిలిచారు. అంగర సూర్యారావు(70) అనే వృద్ధుడు కలవచర్ల గ్రామంలో వీధి కుక్కలు దాడిలో బలంగా గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. ఈ మేరకు సర్పంచ్ గుణ్ణం రాంబాబు మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎలాంటి అవసరం వచ్చినా తనకు తెలియజేయాలని భరోసా ఇచ్చారు. కొంత ఆర్థిక సాయంతో పాటుగా నిత్యవసర సరుకులు అందించారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

- జిజియు అధ్యాపకులుతో సమావేశం
- ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ భూపతి రాజు

విశాలాంధ్ర - రాజానగరం : ఉపాధ్యాయ,అధ్యాపక వృత్తి ఎంతో ఉన్నతమై నదని అయితే పాఠాలు బోధించే ఉపాధ్యాయ,అధ్యాపకులు నిత్యవిద్యార్థులుగా ఎప్పటి కప్పుడు నూతన అంశాలను గ్రహించడం ద్వారా బోధన నాణ్యతను మెరుగు పరుచుకోవచ్చునని అమెరికాలోని ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ భూపతి రాజు పండేటి అన్నారు. మండలం లోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు)లో వర్సిటీ ఉపకులపతి డాక్టర్ చంద్ర శేఖర్ అధ్యక్షతన "ప్రత్యేక బోధనా పద్ధతులు నూతన ఆలోచనాత్మక విధానాలు"అనే అంశంపై మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సమర్థవంతమైన బోధనను అందించడానికి గురువులు నిరంతరం నూతన విషయాలు నేర్చుకోవాలన్నారు.డిజిటల్ యుగంలో విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారని, వీటిని అధ్యాపకులు అంగీకరించి, విద్యార్థుల పరిజ్ఞానాన్ని తగినట్లుగా తమ మేధాశక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిజియు ఉపకులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ వర్సిటీ నుండి కొంతమంది అధ్యాపకులు విద్యార్థులు అడాప్ట్ ఏ విలేజ్ ఫౌండేషన్ కు లైజాన్ అధికారులుగా పనిచేస్తారని ప్రకటించారు.దీంతో సామాజిక సేవల్లో భాగస్వామ్యం అయ్యేందుకు అనువైన అవకాశం కలుగుతుందన్నారు.అనంతరం డాక్టర్ భూపతి రాజును సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎస్ శర్మ, డైరెక్టర్లు డాక్టర్ ఆర్.ఎస్. రాజు,డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ టి.జయానంద్ కుమార్, డాక్టర్ ఎంవిఎస్.బాబు, డాక్టర్ ఎం.డి. ధనరాజు, డాక్టర్ పిజి.రామానుజం,డాక్టర్ కె.వల్లి మాధవి మరియు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రాజానగరం : తమ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి రెండు రోజులు పాటు జరగనున్న అంతర్జాతీయ తెలుగు సదస్సులను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని నన్నయ వర్సిటీ నందు ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్,తెలుగు విభాగం అధిపతులు ఇందుకు సంబంధించి బ్రోచర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ నన్నయ వర్సిటీ, మద్రాస్ విశ్వవిద్యాలయం మరియు ఎస్.వి.కె.పి.అండ్ డాక్టర్.కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పెనుగొండ సంయుక్త ఆధ్వర్యంలో "విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య" అనే అంశంపై ఈనెల 27, 28 తేదీల్లో రెండు రోజులపాటు అంతర్జాతీయ తెలుగు సదస్సును వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.డాక్టర్ వాసిలి వసంత కుమార్ గత గత 5 దశాబ్దాలుగా సాహిత్య ప్రపంచానికి 50 పైచిలుకు పుస్తకాలు అందించిన రచయితగా అందరికీ సుపరిచి తులన్నారు.పాత్రికేయ రంగంలో కాలమిస్ట్ డాక్టర్ వాసిలిగా, విశ్వర్షి వాసిలిగా గత 20 ఏళ్ళుగా పాఠకుల కు పరిచితులు, పత్రికల సంపాదకునిగా అనుభవజ్ఞులు గా, 50 ఏళ్ళుగా యోగ సాధకులు,మాస్టర్ యోగమార్గం లో గురువులు, వీరి వ్యాయం పై విస్తృత పరిశోధనలు జరిగాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్,ఎస్.వి.కె.పి.అండ్ డా.కె.ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.అప్పారావు, కళాశాల పూర్వ తెలుగు శాఖాధ్యక్షు లు ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు,నన్నయ వర్సిటీ తెలుగు శాఖాధ్యక్షులు మరియు సదస్సు కన్వీనర్ డాక్టర్ కెవిఎన్.డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు బేఖాతరు

### ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : అనపర్తి పరిసర ప్రదేశాల్లో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్స్ ల్లో సరైన ప్రమాణాలు పాటించకుండా కెమికల్స్ వాడుతూ శుభ్రత లేకుండా మినరల్ వాటర్ పేరుతో అమ్ముతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తుప్పుపట్టిన యంత్రాలు, ఏళ్ల తరబడి వాడుతున్న క్యాన్లు (వాటర్ టిన్లు), నాచు, శుభ్రత పాటించని ట్యాంకులతో నిబంధనలు బేఖాతర్. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మినరల్ ప్లాంట్ల యజమానులు ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మినరల్ దందా పై అధికారుల పర్యవేక్షణ కరువైందనే విమర్శలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు నీటి శుభ్రత నాణ్యత పరిమాణలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అపార్ ఐడి జనరేషన్‌పై సమీక్ష

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో నాతి బుజ్జి అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి కే హెచ్ నాయక్ ఆధ్వర్యంలో అపార్ ఐడి జనరేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఒకటి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న అందరు విద్యార్థులు 6054 మందికి ఐడీలు జనరేట్ కావాలసి వుండగా 4593 మందికి ఆపార్ ఐడి లు జనరేట్ అయ్యాయని, ఇంకనూ 1461 మందికి ఐడి జనరేషన్ పెండింగ్ ఉందని ఎంఈఓ తెలిపారు. పుట్టిన తేదీ మరియు ఆధార్ కేంద్రాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని వారు తెలియజేశారు. పాఠశాల స్థాయిలో సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి వచ్చి పరిష్కరించుకోవాలని అదనపు ఎంఈఓ వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కరప : మండలంలోని కరప, వేలంగి శాఖ గ్రంథాలయాలలో ఈనెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్టు కరప గ్రంథాలయ లైబ్రేరియన్ ఫణీంద్ర కుమార్, వేలంగి గ్రంథాలయ లైబ్రేరియన్ వెంకట రంగయ్య తెలుపారు. నవంబర్ 14న బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వెంకటరంగయ్య పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాలకు విద్యార్థులు పాఠకులు రచయితలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టీఈసీసీతో ఆదిత్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయం తైపీ ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ (టీఈసీసీ) విద్యా విభాగంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఇది సాంస్కృతిక, విద్యా మార్పిడిని పెంపొందించడానికి ప్రధాన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. ఈ సహకారం ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థు లలో ముఖ్యంగా మాండరిన్‌లో భాషా నైపుణ్యాలను పెంపొందించడం, ఉద్యోగ అవకాశాల కోసం వారి అభ్యాస అనుభవాన్ని, భాషా నైపుణ్యాలు మెరుగు పరచడంపై దృష్టి సారిస్తోంది అని వివరించారు. ఢిల్లీలో ఆదిత్య యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పిఎస్ రంజిత్, టీఈసీసీలో ఎడ్యుకేషన్ డివిజన్ డైరెక్టర్ పీటర్స్ చెన్, భారతదేశంలో తైవాన్ రాయబారి బౌష వాన్ గెర్, సీఈఓ విజయ కొమార్ సాక్షిగా జరిగిన కార్యక్రమంలో ఎంఓయూ పై సంతకాలు చేశారు. ఈ సహకారం కింద, పాఠ్యాంశాలను రూపొం దించడంలో, మాండరిన్ భాషా కోర్సులను మూల్యాంకనం చేయడంలో నిపు ణులైన మాండరిన్ ఉపాధ్యాయులను నియమించడంలో టీఈసీసీ విశ్వవిద్యాల యానికి సహాయం చేస్తుంది. ఈ ఉపాధ్యాయులు అవసరమైన సెమిస్టర్లలో మాండరిన్ భాషా కోర్సులను నిర్వహిస్తారు, విద్యార్థుల భాషా నైపుణ్యాలు సాంస్కృతిక అవగాహనను విస్తృతం చేయడంలో సహాయపడతారు, ఏకంగా తైవాన్ సెమీకండక్టర్, ఐటి పరిశ్రమలలో ఇంటర్న్‌షిప్ భారతదేశం, తైవాన్ మధ్య విద్యా, సాంస్కృతిక సంబంధాలు బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన దిశను సూచిస్తుంది. తైవాన్ పరిశ్రమలకు ప్రత్యేకమైన విద్యా వనరులు, ఉద్యోగ అవకాశాలు విద్యార్థులకు అందిస్తుంది.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### కలెక్టర్ షణ్మోహన్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కాకినాడ : పౌర గ్రంథాలయ శాఖ అధీనంలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్స్, కరపత్రాలను గౌరవ కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 14 నుండి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తారని, అలాగే ఈ సంవత్సరం కూడా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు 14 నుంచి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తారని, గ్రంథాలయ వారోత్స వాలు ప్రారంభం మొదలు బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, విద్యార్థిని, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, గ్రంథాలయ ఉద్యమ కారుల సంస్మరణ సభలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథా లయ, ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జ్ కిషోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీపురం వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది రవికుమార్,కార్యాలయ సిబ్బంది సాయి వెంకట్రావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఆరోపణలు సిగ్గుచేటు

విశాలాంధ్ర - కాకినాడ : తన ఉనికిని కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి కన్నబాబు తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని జనసేన సీనియర్ నాయకుడు, మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం అనంతరం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి కన్నబాబు బాధ్యతలు చేపట్టారు. తదనంతరం పలు మాధ్యమాల్లో ఆయన పార్టీ మారుతున్నట్టు ప్రచారం సాగింది. స్థానిక డీకన్వెన్షన్ హాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో తొలిసారిగా సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వంపై పలు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీ గీత తదితరులు హాజరయ్యారు. సభనుద్దేశించి ఎమ్మెల్యే కొండబాబుపై ఆరోపణలు చేయడం ద్వారం పూడికి పరిపాటిగా మారిందన్నారు. కిల్లీ కొట్టునుంచి లిక్కర్ దుకాణాలు వరకు కూటమి నాయకులు దందా చేస్తున్నట్టు ఆయన ఆరోపించారని, కాకినాడ నగరంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి ప్రజా ప్రతినిధిగా వున్నపుడు ఎమ్మెల్సీగా పద్మశ్రీకి అవకాశం కల్పించారు. కానీ ఆమె రాజీనామా చేసినపుడు ఇది తగదని ఎందుకు ఖండించలేదని మల్లాడి ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌తోపాటు మత్స్యకార జాతిని దుర్భాషలాడటం వల్లనే ద్వారంపూడికి ప్రజలు బుద్ధి చెప్పారనే విషయాన్ని మర్చిపోవడం దురదృష్టకరమని మల్లాడి అన్నారు. కన్నబాబుకు రాష్ట్రంలో పెంచిన పెన్షన్లు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఉచిత సిలెండర్లు దీపావళి నుంచి అమలయ్యాయని, అవి కన్నబాబుకు కనిపించకపోవడం కడు శోచనీయమన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులను వాలంటీర్లతో పోల్చరని, కానీ గత అయిదేళ్లలో వాలంటీర్లు చేసిన ఘనకార్యాలు కన్నబాబు గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా చవకబారు విమర్శలు మానుకోవాలని మల్లాడి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కరాటం ప్రవీణ్

విశాలాంధ్ర - అమలాపురం : గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 5వ తేదీన ఈ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలయింది. త్వరలో జరగున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అమలాపురం మండలం, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సేవారత్న, డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డు గ్రహీత కరాటం ప్రవీణ్ పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. స్థానికుడైన ప్రవీణ్ అందరికీ చిర పరి చితుడు, విద్యార్థి సంఘ నాయకుడుగా, కోనసీమ రైల్వే సాధన సమితి ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో జేఏసీ సభ్యులతో ఆయన కలిసి పనిచేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. ప్రముఖ అమలాపురం శ్రీ వెంకటేశ్వర కళాశాల వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయులతో ఉన్న మంచి సంబంధాలు తనకు మంచి విజయాన్ని చేకూరుస్తాయని ప్రవీణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సాన్స్‌పై అవగాహన



విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగరలో జిల్లా వైద్య వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు మేరకు వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్ డి రత్నకుమారి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి సాన్స్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్ పిఎంఎస్ డి రత్నకుమారి మాట్లాడుతూ న్యుమేనియా ఒక ప్రమాదకరమైన వ్యాధి అని, ఐదు సంవత్సరాలలోపు వయసు గల పిల్లలలో మరణాలకు ఇది ఒక అతి ముఖ్య కారణం అవుతుందని, ప్రాథమిక దశలోనే గుర్తిస్తే వైద్యం చేసినట్లయితే పిల్లల్లో మరణా లను అరికట్టవచ్చని అన్నారు., ఈ కార్యక్రమములో ఎంపిహెచ్ ఈఓ జె మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ రామారావు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

విశాలాంధ్ర - ఆలమూరు : వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం మనందరి బాధ్యతని సర్పంచ్ సంగీత సుభాష్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పినపళ్ల గ్రామంలో స్థానిక అంగన్వాడి కేంద్రం నందు పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉల్లాస్ నవభారత్ సాక్షరతా కార్యక్రమంలో భాగంగా విద్యపై వాలంటీర్ టీచర్లు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్ష్య రాస్యులైన వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకాను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా దిద్దాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్కపట్ల లక్ష్మణరావు(లచ్చి బాబు), పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, కార్తీక వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో 2,000 మంది పైబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఉదయం ఆలయం వద్ద గల ఉసిరి చెట్టు పచ్చిగోళ్ళ శ్రీనివాస్, గాదె సుబ్బారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ పచ్చిగోళ్ళ జనార్దనరావు, కళ్యాణ మండపము, కొల్లూరి గున్నయ్య మినీ కళ్యాణ మండపము, వాసవి ఫంక్షన్ హాల్‌లో భోజన ఏర్పాట్లు సంఘ అధ్యక్షులు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, కార్తీకవన సమారాధన కమిటీ చైర్మన్ సింగసెట్టి కుమార్, కో చైర్మన్లు బొనగిరి పంచముఖి, చక్కా ప్రవీణ్, కోశాధికారి నిట్టాల శ్రీరామ్ వరదా సూరిబాబు తదితరులు వారి సేవలను అందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంచర్ల బాబి, కోశాధికారి కృష్ణ మోహన్, పోశెట్టి సూరి బాబుపాల్గొన్నారు.

## వన సమారాధనతో ఆత్మీయులు

విశాలాంధ్ర - కొవ్వూరు : ఆత్మీయ బంధాలను పెంపొందించే కార్తీక్ వన సమారాధన మహోత్స వాలను కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించినట్టు కొవ్వూరు ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు మట్టే ప్రసాద్ తెలిపారు మంగళ వారం పట్టణంలోని టీడీపీ నాయకులు సూరపనేని చిన్ని ఫామ్ హౌస్‌లో ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలం శ్రీనివాస్ దంపతులు పీటలపై కూర్చొని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నియోజకవర్గంలోని రాజకీయ నాయకులు, ఆత్మీయ బంధువులు పాల్గొన్నారు.

## అక్రమ చెరువుల తవ్వకం నిలిపివేయాలి

విశాలాంధ్ర – కరప : కరప మండలం కొంగోడు గ్రామంలో ఎస్సీ పేట ఆనుకుని అక్రమంగా చెరువులు తవ్వకం చేస్తున్నారని వాటిని వెంటనే నిలుపుదల చేయాలని కొంగోడు గ్రామస్తులు వందలాదిగా వచ్చి కరప తాసిల్దార్ ఆఫీస్‌ను ముట్టడించారు. మేడిశెట్టి రామకృష్ణ అనే ఆ స్వామి ఎటువంటి అనుమతులు లేకుండా రోయ్యల చెరువులు తవ్వి వాతావరణాన్ని కలుషితం చేయడమే కాకుండా ఇటుకుల బట్టి పెట్టి వాతావరణాన్ని కలుషితం చేస్తూ మా ప్రాణాలతో ఆడుకుంటున్నారని కొంగోడు గ్రామస్తులు తాసిల్దార్కు ఫిర్యాదు చేశారు. ఈ చెరువులకు అనుమతులు ఇవ్వకుండా తక్షణమే నిలుపుదల చేసి గతంలో తవ్విన చెరువులను కూడా పూడ్చివేసి విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామస్తుల ఆరోగ్యాలను కాపాడాలని వారు తెలిపారు. చెరువుల్లోనీరు బావుల్లోకి పూరి ఉప్పునీరుగా మారి వాడుకోవడానికి అనువుగా లేవని ఇవి చెరువుల్లో వాడే కెమికల్ వలన జల కాలుష్యం ఏర్పడి నీరు కలుషితం అవుతుందని ఈ నీటిని త్రాగిన పశువులకు అనేక రోగాలు సంభవిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీనిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఎన్ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ ముట్టడిలో పి వెంకన్న, ఎన్ లోవరాజు, విజయ్, శివప్రసాద్, సింహాచల, సత్య, వెంకటరమణ, నాని బాబు, గణేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర – గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల "అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ – 2024" పోటీలు విజయవంతంగా ముగిశాయి. పురుషుల విభాగంలో ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, మహిళల విభాగంలో ఎస్ఆర్ గుడ్లవల్లేరు కళాశాల, మెన్ & విమెన్ ఛాంపియన్‌గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎమ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జెఎన్‌టియుకె టోర్నమెంట్ పరిశీలకులు అథ్లెటిక్ కోచ్ పిపివి ప్రసాద్ రెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ డా ఏ రమేష్‌లు చేతుల మీదుగా విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. డీన్ వి సత్యనారాయణ, డీన్ ఏకె సుబ్బారావు, పిఈటి అసోసియేషన్ నాయకులు నూకరాజు, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా రవి పాల్గొన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో వివిధ పోటీలలో పాల్గొనేందుకు జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలో గల వివిధ కళాశాలలకు చెందిన 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా ఎమ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా నిర్వహించినందుకు సహకరించిన అడ్మిన్ సిబ్బంది మరియు ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పిఈటిలు వివిధ కళాశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో "శ్రీ సహస్ర చండీ యాగం"

విశాలాంధ్ర – గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం నందు ఈనెల 12వ తేదీ నుంచి వరకు చతుర్వేద పారాయణ 16 వరకు పురస్సర "శ్రీ సహస్ర చండీ యాగం" నిర్వహించనున్న విషయం విధితమే "శ్రీ సహస్ర చండీ యాగం" ఉదయం 5:00 గంటల నుండి గణపతి పూజా కార్యక్రమంతో ప్రారంభమైందని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డా నల్లమిల్లి శేషారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజులు జరుగుతాయని పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయచాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రో చాన్స లర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి శృతి రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి సుగుణ రెడ్డి, ఆదిత్య కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర్ రెడ్డి, గాయత్రి రెడ్డి, ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది ,100 మంది ఋత్విక్కులు. భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం చాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి రాజ్యలక్ష్మి, ప్రో చాన్సలర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి శృతి రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి సుగుణ రెడ్డి, ఆదిత్య కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర్ రెడ్డి, గాయత్రి రెడ్డి పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును పరిరక్షించండి

విశాలాంధ్ర – అమలాపురం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాటంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు పోరాటాలు బలిదానాలు ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకొని నేడు 5 లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిం చింది. ఆ మహనీయుల కలల సహకారమైన ఈ ప్రాంత అభివృద్ధి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్లు పన్నుల రూపంలో చెల్లించి దేశ ప్రగతికి ఉపయోగపడిన విశాఖ ఉక్కు పట్ల ప్రభుత్వాల వైఖరి దుర్మార్గంగా మారింది. లాభంలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేట్ వారికి కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నంలో కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. నాలుగు ఏళ్లుగ అనేక కఠినమైన ఆంక్షలు విధించి ప్లాంట్ భవిష్యత్తును అంధకారం చేసి ఉత్పత్తి నిలిపి వేసిందని, నాలుగు నెలలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా, సిఐఎస్ఎఫ్, హోంగార్డులు, చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు చెందవలసిన డిఏ బేసిక్ నిలిపివేత, అక్టోబర్ నెలలో ఉద్యోగుల వేతనాలు సగం మాత్రమే ఇచ్చి నేటి వరకు కాలయాపన చేయడం, కార్మికులకు ఇవ్వాల్సిన గ్రీవు, పిఎఫ్, లీవ్ ఎన్కాస్మెంట్ కోసం ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన 600 కోట్ల సొమ్మును యాజమాన్యం విత్‌డ్రా చేయడం పై పరిణామాలను గమనిస్తే తెలుగు వారి ఆకాంక్ష పై కేంద్రం దాడి కొనసాగుతుందని దీనిపై కూటమి పెద్దలు త్వరితగతిని స్పందించాలని, స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయిలో నడిపించాలని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ నందన్ పోరాట కమిటీ సభ్యులు రాష్ట్ర తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ సీనియర్ నేత విళ్ళ రామ్మోహన్ కుమార్ నేటి ఉదయం అమలాపురంలో కలిసి గతంలో ఆయన తండ్రి దివంగత నేత జీఎంసి బాలయోగి ప్లాంటుకు చేసిన సేవలను గుర్తు చేశారు. వచ్చే వారం జరిగే పార్లమెంటు సమావేశాల్లో విశాఖ ఉక్కుకు పై స్పందించాలని కూటమి పార్టీల ఎంపీలు ప్లాంట్ పరిరక్షణకు సమన్వయంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్లాంటుని ప్రభుత్వ రంగంలో కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ఎక్సైజ్ దాడుల్లో 13మంది అరెస్టు

విశాలాంధ్ర – ఆలమూరు : ఆలమూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో ఎక్సైజ్ అధికారులు అక్టోబర్ నవంబర్ నెలలో నిర్వహించిన దాడుల్లో నాటు సారా, అక్రమ మద్యం విక్రయిస్తున్న 12 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్టు చేసినట్లు ఆలమూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కేసులలో 42 లీటర్ల నాటు సారా 19 లీటర్లు అనధికార మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. సుమారు 400 లీటర్ల బెల్లం ఊట, రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. అనధికారంగా మద్యాన్ని , అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం ఉంటే తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తరచు నాటు సారా, అక్రమ మద్యం విక్రయాలు చేపడితే వారిపై పిడి యాక్ట్ కేసులు ప్రయోగిస్తామని నాగేశ్వరరావు తెలిపారు. విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే 970128 7828 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని నాగేశ్వరరావు తెలిపారు. ఇజ్రాయిల్,జి సూర్య నారాయణ అనే వ్యక్తుల వద్ద నుండి 21 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ద్వాదశి జ్యోతిర్లింగాలకు హోమం

విశాలాంధ్ర – ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామంలో వివేకానంద స్వామి సేవాసమితి సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు సంయుక్తంగా శ్రీ పార్వతీ భోగేశ్వర స్వామి వారి ఆలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాల విగ్రహాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు తదితర కార్యక్రమాలను అర్చకుల ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు వరుపుల సుబ్బారావు హోమంలో పాల్గొని పూజా తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల కనకారావు మాట్లాడుతూ కార్తీక మాసంలో సాంబశివుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా గత జన్మలో చేసిన పాపాలు నశించిపోయి అత్యంత పుణ్యఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ప్రత్తిపాడు నియోజవర్గంలో వివిధ గ్రామాల్లో అనేక దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ సభ్యులు వివేకానంద సేవా సమితి సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపర్తి గ్రామ ఇంచార్జ్ పంతం పద్మనాభం, విశ్వహిందూ పరిషత్ సభ్యులు కటకం కిరీటి, పాబోలు దేవి, బుగతా సుగుణ, మల్లేశ్వరి, ఇందిరా, గిరిజ, వివేకానంద సేవా సమితి కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ప్రజలకు ఆమోదయోగ్యం : ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర – జగ్గంపేట : రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని టిటిడి బోర్డుమెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి సారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు, అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉపయోగపడుతుందన్నారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని విమర్శించారు. అసెంబ్లీకి వచ్చి బడ్జెట్ పై ప్రశ్నించే దమ్ము లేకే జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగ రౌతు రామకృష్ణ, కొత్త కొండబాబు, దాసరి తమ్మన్న దొర, వేములకొండ జోగారావు, గోడే బాల తదితరులు పాల్గొన్నారు. జిల్లా మేనేజర్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి విశాలక్ష్మి పాల్గొన్నారు.

# 22న కౌలు రైతుల జిల్లా సదస్సు విజయవంతం చేయాలి



విశాలాంధ్ర – రాజోలు : ఈనెల 22వ తేదీన సఖినేటిపల్లిలో జరిగే దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెల్లుబోయిన కేశవశెట్టి పిలుపునిచ్చారు. మంగళవారం సఖినేటిపల్లి మండలం శృంగవరపాడు గ్రామంలో జరిగిన కౌలు రైతుల సమావేశం జరి గింది. జిల్లా వ్యాప్తంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నీల కాంతేశ్వరస్వామి, రాఘవేంద్ర స్వామి దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతుల శిస్తులు, దేవస్థానం భూములలో కౌలు రైతులు కట్టుకున్న ఇండ్లకు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో కౌలు రైతుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ఈనెల 22వ తేదీన సఖినేటిపల్లిలో భారీ కౌలు రైతుల సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర రైతు సంఘం నాయ కులు కెవివి ప్రసాద్, ఈశ్వరయ్య, జమలయ్య పాల్గొంటారు. కాబట్టి కౌలు రైతులందరూ పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ. రాజేంద్ర ప్రసాద్, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జిబాబు, మహిమ కోకోనట్ ప్రొడ్యూసర్స్ సంస్థ వ్యవస్థాపకులు టాండన్ రాజు, దొరబాబు, సూర్యరావు, జీవన రాజు, నాగేశ్వరరావు, దొండపాటి. చిట్టిరాజు, చంద్రమోహన్, తిరుపతి పాల్గొన్నారు.

# నాయకులను తీర్చిదిద్దే ఫ్యాక్టరీ సీఎం : మంత్రి సుభాష్



విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్ర రాష్ట్ర రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన మార్క్ ఈ బడ్జెట్లో సుస్పష్టంగా కనిపించిందని, కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ చూస్తే ప్రతి ఒక్కరికి ఈ విషయం అవగతం అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల రెండో రోజైన మంగళవారం స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించిన వర్క్ షాప్లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2024-25 బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, అభివృద్ధి, సంక్షేమం కలబోతగా బడ్జెట్ ఉందని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేశారని సుభాష్ పేర్కొన్నారు. "నాడు ఒక్కో కుటుంబంలో ఒక ఉద్యోగి ఉండాలనే నినాదం నుంచి ఇప్పుడు ఒక్కో కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త"ను తయారు చేయాలనే నినాదం, దృఢ సంకల్పంతో ప్రభుత్వం వడివడిగా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. గత జగన్ ప్రభుత్వం బటన్ నొక్కుడు కార్యక్రమం తప్ప అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని విమర్శించారు. లోప భూయిష్ట ఎక్సైజ్, ఇసుక విధానాలు, సహజ వనరుల దోపిడీ, అరాచక కార్యక్రమాలుతో రాష్ట్ర ఆదాయానికి భారీ గా గండి కొట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్ర బాబునాయుడు హైదరాబాదును తీర్చి దిద్దిన తీరు వర్ణనాతీతంగా మంత్రి అభివర్ణించారు. ఏంగా బడ్జెట్లో అన్నదాతకు అగ్ర తాంబూలం వేసి వ్యవసాయ రంగానికి ఊపిరి పోసారన్నారు. విద్యా, వైద్య రంగాలకు భారీ కేటాయింపులు చేశారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు అమోఘమని మంత్రి సుభాష్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజా దీవెనలు ఇలాగే నిరంతరం కొనసాగించాలని మంత్రి సుభాష్ ప్రజలను కోరారు.

# సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేయండి : జెసి నిశాంతి

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లాలో కోతకు వచ్చిన వరి పంటను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేస్తూ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని ఆమె చాంబర్లో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ కస్టోడియన్ అధికారులు వాహనాల మూమెంట్ అదికారులుగా వ్యవహరిస్తూ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియ సకాలంలో చేపడుతూ వాహనాలు నిలిచి పోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ కోఆర్డినేట్స్ ఉండాలని స్పష్టం చేశారు. జిపిఎస్ యాక్టివేషన్లో ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాలను ఎక్కడ రిక్వైర్మెంట్ ఉంటే అక్కడికి పంపాలని ఆదే శించారు. తుఫాను సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్త చర్యలకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కంప్యూటర్లు సహకార వ్యవసాయ శాఖలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 48గంటలలో ధాన్యం సొమ్ము లు రైతు ఖాతాకు జమ కావాలన్నారు. హమాలీల యూనియన్ లీడర్ల సెల్ నెం బర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తూనికలు, కొలతలు శాఖ వారు తూనికల వేస్కేల్స్ తనిఖీ చేయాలని సూచిం చారు. ఓపెన్ మార్కెట్ ధాన్యం కొనుగోలు కేం ద్రాల ద్వారా ఏ పరిమాణంలో ధాన్యం విక్రయి స్తున్నది నివేదిక పంపాలన్నారు. జిల్లా రవాణా అధి కారి అవసరమైన వాహనాల ను సమకూర్చాలన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికలు

- ఆర్ట్స్ కళాశాలలో రిసెప్షన్ కేంద్రం పరిశీలన
- జిల్లా వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- డిసెంబర్ 4న మెటీరియల్ పంపిణీ
- 5న ఉదయం 8 నుంచి

సాయంత్రం 4 వరకూ పోలింగ్ : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని పోలింగు కేంద్రాలకు మెటీరియల్ తరలించేందుకు నగరంలో ఆర్ట్స్ కళాశాలలో రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలియచేశారు. మంగళవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల, ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల ను డి ఆర్ వో, ఆర్ డి వో లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, జిల్లా పరిధిలో మొత్తం 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ప్రతి మండలం ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలో రెండు పోలింగు కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా పోలింగ్ కేం ద్రాలకు పోలింగ్ మెటీరియల్, ఎన్నికల సిబ్బంది స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి డిసెంబర్ 4వ తేదీన బయలుదేరి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందన్నారు. కలెక్టరు వెంట డిఆర్వో టి. శ్రీరామచంద్ర మూర్తి, ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 23న జంగారెడ్డిగూడెంలో జరిగే ఏలూరు జిల్లా మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం కరపత్రాలు విడుదల చేశారు .ఏలూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే విగ్నేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా అమూల్యమైనవన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చాలా తక్కువ జీతాలకు పనిచేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ అప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని . మున్సిపల్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.నూజివీడు ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డ్రైవర్లకు రూ. 18500లు ఇవ్వాలని. మున్సిపల్ కార్మికులకు ఆర్జిత సెలవులు ఇవ్వాలని పుల్లారావు డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులు నాగేశ్వరరావు, ఉమాదేవి, శ్యామల, ఎలక్షన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ హబ్గా ఏలూరు జిల్లా

### కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర - పెదవేగి : ఉద్యానవన పం టల విస్తీర్ణాన్ని మరింత పెంచి ఏలూరు జిల్లాను 'హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేలా రైతుల్లో అధికారులు చైతన్యం తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఉద్యానవన పంటలలో విస్తృత్త పంటల పెంపకం, ఉత్పాదకత, అంతర పంటల సాగు, తదితర అంశాలపై పరిశీలనకు పెదవేగి మండలంలో దిబ్బ గూడెం, గార్లమడుగు, లక్ష్మీపురం పెదవేగి, తదితర గ్రామాలలో ఉద్యానవన పంటల సాగును కలెక్టర్ అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులతో మాట్లాడారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు విస్తరణ, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, వాతావరణ అనుకూల పరిస్థితులు, ఉత్పా దకత, ప్రకృతి వ్యవసాయం, ఏ ప్రాంతాలలో ఏ పం టలకు అనుకూలం అన్న విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉద్యానవన పంటల సాగులో అంతర పంటల సాగు, మల్టీ క్రాప్ విధానం, డ్రిప్ ఇరిగేషన్ పై కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు.గార్లమడుగు గ్రామంలో తాతిన నరసింహారావు అరటి తోటలలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని పరిశీలించారు. పెదవేగిలోని ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ను కలెక్టర్ పరిశీలించారు. లక్ష్మీ పురంలో కూచిపూడి హరికృష్ణ కొబ్బరి తోటలో అంతర పంటలు గా దాల్చి నచెక్క, యాలకులు, వక్క, జాజికాయ, లిచీ,పంటల సాగు గురించి ఆయా రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

## సీపీఐ నుంచి బహిష్కరణ

విశాలాంధ్ర - భీమవరం : సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పలస్వామిని పార్టీ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సీపీఐ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించినట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి గానీ, విద్యార్థి సమాఖ్య జిల్లా కమిటీకి తెలుపకుండా ఏఐఎస్ఎఫ్ పేరుతో జిల్లాలో పలు విద్యా సంస్థల నుంచి నగదు వసూళ్లు చేస్తూ ఆర్థిక అరాచకత్వానికి పాల్పడడాన్ని క్రమశిక్షణా రాహిత్యంగా పరిగణిస్తూ అప్పల స్వామిని సీపీఐ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించినట్టు భీమారావు తెలిపారు.

## అదుపుతప్పి వ్యాను బోల్తా : ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బాదంపూడి జాతీయ రహదారి వద్ద మంగళవారం ఓ వ్యాను అదుపుతప్పి బోల్తా పడింది. హైదరాబాద్ నుంచి రావులపాలెం ఇంటి సామాన్లు లోడుతో వెళుతున్న వ్యాను బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్లో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారని తెలిసింది. పూర్తి వివరాలు తెలియ రాలేదు.

## అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు : డీఎస్పీ



విశాలాంధ్ర - జగ్గంపేట : ఆకతాయిలు ఎవరైనా మహిళలు, చిన్నారుల పట్ల అసభ్య కరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం డిఎస్పీ హరిరాజు హెచ్చరించారు. మండలంలోని కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా చట్టాలు, హక్కులు, బాల బాలికల రక్షణ పట్ల ఎస్సై టి రఘునాధ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మహిళ పోలీసుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పీ సీఐ వైఆర్కె శ్రీనివాస్ హజరయ్యారు. డీఎస్పి మాట్లాడుతూ మహిళల చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా మీతో అసభ్య కరంగా ప్రవర్తిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ఎం గోపాలకృష్ణ, పిడి శ్రీనివాసరావు, మహిళా పోలీసులు, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# దాచుకో ... దోచుకో అన్నట్టుగా కూటమిపాలన

విశాలాంధ్ర - కొవ్వూరు : ఎన్నికల ముందు ఉచిత ఇసుక విధానం ప్రవేశపెడతామని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల అనంతరం గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం ఎక్కువ నగదు వసూలు చేస్తుందని కొవ్వూరు నియో జక వర్గం వైసీపీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక కొవ్వూ రు పట్టణం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇసుక ద్వారా ఎంతైతే అమౌంట్ వస్తుందో అంత అమౌంట్ ప్రభుత్వానికి చెల్లించేవారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక ద్వారా వచ్చిన అమౌంట్ మొత్తం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల నాయకులకు వెళుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంలో అక్రమంగా ఇసుకను తరలించడమే కాకుండా ఎమ్మెల్యేలకు నాయకులకు లంచం ఇవ్వా లంటూ తెలుగు దేశం నాయకులు డిమాండ్ చేస్తు న్నారని దేనికి సంబంధించిన ఆడియో గత రెండు రోజులుగా హల్చల్ చేస్తుందని తలారి వెంకట్రావు అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలన దాచుకో దోచుకో అనే విధంగా ఉందని విమర్శలు చేశారు. ఉచిత ఇసుక విధానం అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి కందుల దుర్గేష్ చెబుతున్నప్పటికీ స్థానిక నాయకులు దాన్ని పట్టించుకోకుండా ఇసుక దందాకు దిగుతున్నారని తలారి వెంకట్రావు విమర్శించారు.

## ఘనంగా మాజీ మంత్రి మూర్తి రాజు వర్ధంతి

**విశాలాంధ్ర - నిడమర్రు:** నిడమర్రు మండలం పెదనిండ్రకొలనులో ఉన్న గాంధీభవనంలో చింతల పాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు 12వ వర్ధంతి కార్యక్రమం మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి ఇందుకూరి ప్రసాదరాజు అధ్యక్షతన మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వోదయ నాయకులు, మానవత నాయకులు జానకిరామరాజు ఆర్ వి ఎస్ రాజు , స్థానిక నాయకులు , పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు. పెదనింద్ర కొలనులో ఉన్న గాంధీభవన్‌ను భవిష్యత్తు విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సమావేశంలో తీర్మానించారు. జిల్లా స్థాయిలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు సర్వోదయ మండలి వారు బహుమతులు అందించారు.

## గటక ఫైట్‌కి విద్యార్థుల ఎంపిక

**విశాలాంధ్ర - కలిదిండి:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గటక ఫైట్‌కి కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సానా రామారావు మంగళవారం తెలిపారు. ఈనెల 7న విజయవాడలో జిల్లాస్థాయిలో ఫెడరేషన్ గటక ఫైట్ నిర్వహించగా అందులో గెలుపొంది 9న రేణిగుంటలో జరిగిన నేషనల్ సెలక్షన్ లో ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా వారిలో తమ పాఠశాలకు చెందిన పాము. జగదీష్ రాము, కొండేటి. చంద్ర నాగసాయి గణేష్ లు గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. ఢిల్లీలో జరిగే నేషనల్ గేమ్ కి ఆంధ్రప్రదేశ్ టీం తరపున తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. కర్ర సాము లో తరిఫీదు ఇచ్చిన కోచ్ అందుగుల మధుబాబు, ఏపీ సెక్రటరీ సత్య శ్రీకాంత్ నేషనల్ టీం మేనేజర్‌గా సెలెక్ట్ అయ్యారని అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన ఇద్దరు విద్యార్థులను కోచ్ మధుబాబును ప్రిన్సిపాల్ పాండురంగారావు, పడమట పాలెం సర్పంచి సానా. మీనా సరస్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## టెన్త్ పరీక్షలపై అవగాహన

**విశాలాంధ్ర - పెంటపాడు :** మండలంలోని ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో ఎస్ఎంసి అత్యవసర సమావేశం ప్రధానోపాధ్యాయులు నారిపాటి రాజేష్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విషయంపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ పోటీలలో జాతీయ స్థాయి వాలీబాల్ జట్టుకు నల్లి పోసియ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఎన్నికైన సందర్భంగా ఉపాధ్యాయులు మరియు ఎస్ఎంసి కమిటీ పోసియ్యను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ కళింగ లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు నారిపాటి రాజేష్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో తమ పిల్లలు మంచి మార్కులతో పాసయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఇంటి దగ్గర పిల్లలను చదివించాలని సూచించారు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. అరుణ,ఎం. శశి కపూర్, కె. లక్ష్మీనారాయణ,ఎస్ఎం సి వైస్ చైర్మన్ కె. వరలక్ష్మి,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యుమోనియా దినోత్సవం

**విశాలాంధ్ర - కాకినాడ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం ప్రతీ సంవత్సరం 12 నవంబర్ అంతర్జాతీయ న్యుమోనియా డే 2024 కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పీడియాట్రిక్ లెక్చర్ గ్యాలరీ నందు డిఎమ్‌హెచ్‌ఓ డా జె నరసింహ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా SAANS (Social awareness & Action plan to Neutralize Pneumonia Successfully) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 12 నవంబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న ఎఎన్ఎంలు, ఆశాలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, డాక్టర్లు న్యుమోనియా వ్యాధిని శిశువులలో త్వరగా గుర్తించి చికిత్స చేయుట ద్వారా 5 సంవత్స రాలలోపు పిల్లల మరణాలు నివారించ వచ్చునని తెలియజేశారు. వ్యాధి నిరోధక టీకాలు ప్రణాళిక ప్రకారం వేయించాలని తల్లులకు సూచించారు. జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి, డా కెవి సుబ్బరాజు మాట్లాడుతూ తల్లులకు న్యుమోనియా గురించి అవగాహనా కల్పించాలన్నారు. ముఖ్యంగా Pneumococcal Conjugate Vaccine (పివిసి టీకాలు) రెండు మోతాదులు ఆరు వారాలు, పద్నాలుగు వారాలలో మరియు 9 నెలలకు బూస్టర్ డోస్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా లావణ్య కుమారి, వైస్ ప్రిన్సిపాల్ డా శశి, డా మాణిక్యాంబ హెచ్ఓడి పీడియాట్రిక్, డా అనురాగమయి, హెచ్ఓడి గైనిక్, డిఎల్ఎటిఒ డా ఆర్ రమేష్, జిల్లా ఇమ్మునైజెషన్ అధికారి, డా కెవి సుబ్బరాజు, డా ఐ ప్రభాకర్, పిఆర్‌బిఎస్‌కె, ఇన్‌ఛార్జ్ డిపిఎంఒ ఎన్‌హెచ్ఎం డా సురేఖ, ఇన్‌ఛార్జ్ ఎఫ్ఆర్‌టిసి మెడికల్ ఆఫీసర్ డా విల్సన్, ఇన్‌ఛార్జ్ డిఎంఒ డా రవి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక వ్రతాలు

**విశాలాంధ్ర-దేవరపల్లి:** దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయం వద్ద సామూహికంగా అన్నవరం వీర వెంకట సత్యనారాయణ కృషిస్వామి వ్రతాలు నిర్వహిం చబడినవి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వై. సుజనా శర్మ, మొక్కపాటి శ్రీనివాసరావు శర్మ, రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, కుంకుమ పూజ, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించినారు. ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా సామూహికంగా అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్రతంలో కూర్చున్న భక్తులకు అందరికీ స్వామివారి ప్రతిమ మరియు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొయ్యలమూడి సురేంద్ర, అరుణ దంపతులు, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, విజయలక్ష్మి దంపతులు, యాల్లమాటి చిన్న రామారావు, వెంకటలక్ష్మి దంపతులు, మేడికొండ త్రిమూర్తులు దంపతులు, కొయ్యల మూడి సత్యనారాయణ, చంద్రమ్మ దంపతులు, కొయ్యలమూడి కాశీ విశ్వనాథం, గీత దంపతులు ఈడుపుగంటి బాబ్జి దంపతులు పాల్గొన్నారు.

## 'ప్రపంచ న్యుమోనియా దినోత్సవం'

**విశాలాంధ్ర - కాకినాడ :** స్థానిక భానుగుడి వద్ద ఉన్న సాయి ఊపిరితిత్తుల ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'ప్రపంచ న్యుమోనియా దినోత్సవం' సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అవసరమ్మెన వారికి మందులు పంపిణీ చేసారు. ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డా డి శేషగిరిరావు మాట్లాడుతూ న్యుమోనియా అనేది బ్యాక్టీరియా, వైరల్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల ఊపిరితిత్తులలో వాపు, ద్రవం చేరడం వలన సంభవిస్తుందని, దీని వలన శ్వాస తీసుకోవడం కష్టతరం అవుతుంది. పసుపు, ఆకుపచ్చ లేదా రక్తపు శ్లేష్మంతో జ్వరం, దగ్గును కలిగిస్తుందని అన్నారు. డా అడ్డాల మాట్లాడుతూ మన పర్యావరణ కారకాలు, ముఖ్యంగా వాయు కాలుష్యం, ప్రపంచవ్యాప్తంగా న్యుమోనియా కేసులు పెరగటానికి గణనీయంగా దోహదం చేస్తాయని, పారిశ్రామిక కాలుష్య కారకాలతో సహా ఇండోర్ , అవుట్‌డోర్ వాయు కాలుష్యం శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుందని. ఔను ప్రకారం, వాయు కాలుష్యం ఏటా 1.6 మిలియన్లకు పైగా న్యుమోనియా మరణాలకు కారణం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా నాగేంద్ర, డా వివి రావు, డా పద్మావతి, డా శైలజ, డా చైతన్య, డా సిరాజ్, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నసమారాధన

**విశాలాంధ్ర-దేవరపల్లి:** దేవరపల్లిలో గోపాలపురం రోడ్డులో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మంగళవారం పర్వదినం పురస్కరించుకొని భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించారు. అంతకుముందు ఉదయం స్వామివారికి ప్రత్యేక కుంకుమ పూజ సింధూర పూజ తమలపాకులతో పూజలు నిర్వహించారు అర్చకులు సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ పూజ కార్యక్రమాలు జరిగాయి ఆంజనేయ స్వామికి వివిధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన అన్న సమాధా నాలు దాదాపు 5 వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. దేవరపల్లి బందపురం దుద్దుకూరు గొల్లగూడెం రామన్నపాలెం లక్ష్మీపురం ధూమంతునిగూడెం కృష్ణం పాలెం కొత్తగూడెం గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు విశేషాలు ఏర్పాట్లు చేశారు

## న్యుమోనియాపై అవగాహన

**విశాలాంధ్ర - ఉంద్రాజవరం:** బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యుమోనియా లక్షణాలను వెంటనే గుర్తించడం వలన 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లల ప్రాణాలను కాపాడవచ్చని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్ వి ప్రసాద్ సిబ్బందికి సూచించారు. ఉంద్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం న్యుమోనియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ న్యుమోనియా ఒక ప్రమాదకరమైన వ్యాధి అని, 5 ఏళ్ల వయసులోపు పిల్లల మరణాలకు కారణంగా ఉందన్నారు. ఫిబ్రవరి 28 వరకు న్యుమోనియాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారమన్నారు. దగ్గు, జలుబు ఎక్కువగా ఉండటం, ఎక్కువ సార్లు వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునే సమయంలో డొక్కలు ఎగర వేయడం, అధిక జ్వరంతో ఉండటం వంటివి న్యూమోనియా లక్షణాలన్నారు. మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పైనవున్న లక్షణాలతో పిల్లలు ఉన్నట్లయితే ఇంటి వైద్యంతో సమయం వృదా చేయకుండా, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి, సరైన సమయంలో సరైన వైద్యం పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ కేడివిఎల్ కుమారి, మహిళా ఆరోగ్య పర్యవేక్షకులు కె, నాగ మణి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళన

**విశాలాంధ-దేవరపల్లి:** దేవరపల్లి మండలం వివిధ గ్రామాలలో ధాన్యం రోడ్డు పక్కన ఆరబోయటంతో వాతావరణ పరిస్థితి మబ్బు మబ్బుగా ఉండటంతో రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సార్వావరి నాట్లు వేసినప్పటినుంచి ఇప్పటివరకు వాతావరణ పరిస్థితులు అనుకూలించటంతో రైతులు వర్షాభావ పరిస్థితి నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దేవరపల్లి మండలంలో దేవరపల్లి దుద్దుకూరు గౌరీపట్నంపత్యాజంపూడి గ్రామాలలో ధాన్యాన్ని రైతుల రోడ్డు ప్రక్కన ఆరబెడుతున్నారు. సోమవారం ఉదయం తేలికపాటి చినుకులు పడటంతో రైతులలో ఆందోళన ప్రారంభమైంది ఆరుగాలం పండించిన ధాన్యాన్ని ఆరబెట్టే పరిస్థితిలో వరుణ దేవుడు ఏ పరిస్థితికి తీసుకువస్తాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జేసీను కలిసిన ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు

**విశాలాంధ్ర -భీమవరం:** సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై ఫీల్డ్ స్టడీ, రీసెర్చ్ ప్రోగ్రామ్సులో భాగంగా జిల్లాకు కేటాయించిన పది మంది ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి క్షేత్రస్థాయిలో పలు విషయాలపై అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నైస్వర్గిక స్వరూపం, విస్తీర్ణం, మండలాలు, జనాభా, ప్రధాన పంటలు సాగు, వివిధ శాఖలలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి జాయింట్ కలెక్టర్ శిక్షణ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంలో శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చిన ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు ముస్సోరీ ట్రైనింగ్ సెంటర్లో నేర్చుకున్న విషయాలను జాయింట్ కలెక్టర్ తో ముచ్చటించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకోవడంతో పాటు, క్షేత్రస్థాయి విషయాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ శిక్షణ అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో శిక్షణాధికారుల బృందం నోడల్ అధికారి మరియు భీమవరం ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి విరాళం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలీ గ్రామంలోని వెలిసిన పురాతనమైన దేవాలయాల్లో విశిష్ట కలిగిన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. పెనుమంట్ర మండలం, ఆలమూరు గ్రామ వాస్తవ్యులు ఇందుకూరి బాల బంగార్రాజు స్వాతి దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి అన్నదాన పథకమునకు రూ.12,000లు విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమం త్రాలతో ఆశీర్వచనాలు అందించగా కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకట రమణ మూర్తి, శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రలలో సత్కరించారు.

## మహిళా సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. మహిళా సంరక్షణ కార్యక్రమంలో భాగంగా కపిలేశ్వరపురం మండలం అంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు అంగర ఎస్ఐ పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కపిలేశ్వరపురం మండలం వీధి వారిలంక స్కూల్లో ఎంపీపీ స్కూల్లో మధ్యాహ్నం 02 గంటల నుండి 03 గంటల వరకు మహిళా పోలీస్ అంగర పిఎస్ కానిస్టేబుల్, ప్రధాన ఉపాధ్యాయుడు, సుమారు 60 మంది విద్యార్థులు సంరక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు

విశాలాంధ్ర - పెనుమంట్ర: పెనుమంట్ర మండలం మాముడూరు గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న వాసంశెట్టి రాంబాబు ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. కొత్త మద్యం పాలసీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం పది బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడతాం
- పర్యవేక్షించని అధికారులపై చర్యలు
- రాయన్నపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర పెదవేగి: జిల్లాలో సీసీ రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, పర్యవేక్షించని అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పెదవేగి మండలం రాయన్నపాలెంలో సీసీ రోడ్డు పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్, రోడ్డు వెడల్పు, తదితర అంశాలను దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామాలలో లింక్ రోడ్లను సీసీ రోడ్లను నిర్మిస్తున్నదన్నారు. రోడ్డు నిర్మాణ పనులను ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, పనులను సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్, తదితర అంశాలను పంచాయ తీరాజ్, డ్వామా అధికారులు కలెక్టర్‌కు తెలియజేయగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ రమణమూర్తి, డీఈ శ్రీనివాసరావు, ఏ ఈ మురళి, ఎంపిడిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం వన సమారాధన

విశాలాంధ్ర -కొవ్వూరు : ఆత్మీయ బంధాలను పెంపొందించే కార్తీక్ వన సమారాధన మహోత్సవాలను కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని కొవ్వూరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మట్టే ప్రసాద్ తెలిపారు మంగళవారం కొవ్వూరు పట్టణంలోని టీడీపీ నాయకులు సూరపనేని చిన్ని ఫామ్ హౌస్‌లో కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలం శ్రీనివాస్ దంపతులు పీటలపై కూర్చొని కార్తీక్ దామోదరునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి కొల్లేపర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య సంఘ ఆత్మీయ వన సమారాధన మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని 2024 సంవత్సరం కార్తీక వన సమారాధన మహోత్సవం

అంగరంగ వైభవంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు ఆటపాటలతో సాంస్కృతిక నృత్యాలతో వనస ఆరాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొవ్వూరు నియోజకవర్గంలోని రాజకీయ నాయకులు ఆత్మీయ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బడ్జెట్లో 'సూపర్ సిక్స్' ప్రస్తావన లేకపోవడం హాస్యాస్పదం : టీకే

విశాలాంధ్ర - కొవ్వూరు : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథకాల ప్రస్తావన ఎత్తకపోవడం చాలా హాస్యాస్పదకంగా ఉందని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ కే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కాపవరం గ్రామం కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఫాసి ఉల్లాహ్ బేగ్ నివాసంలో పత్రికా విలేకరుల మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలంటూ ఎన్నికల ముందు ప్రజల్ని మభ్యపెట్టడం తప్ప సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే యువచనలో కూటమి ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు.సంవత్సరానికి ప్రజల మీద 17 వేల కోట్ల విద్యుత్ భారాన్ని వేశారని, గత ప్రభుత్వంలో 16 మెడికల్ కాలేజీలు తీసుకురాగా ఆ మెడికల్ కాలేజీల డెవలప్మెంట్ కి ఒక్క రూపాయి కూడా వెచ్చించకపోవడం చాలా బాధాకరమనిఅన్నారు.

అమరావతి ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అంటున్న ఈ ప్రభుత్వం అమరావతికి కేవలం 3 వేల కోట్లే బడ్జెట్ పెట్టడం చాలా హాస్యాస్పదకంగా ఉందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ సతీమణి భారతి పిఏ వర్రా రాఘవరెడ్డి నీ అరెస్టు చేయడం సరైనదని, విజయమ్మను షర్మిలను, సునీతాను అసభ్యకరమైన పదజాలాలతో సోషల్ మీడియాలో వేధించారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ సి సి వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్, ఏఐసీసీ సభ్యులు అమర్ జహబేగ్, తూర్పుగోదావరి మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎం శారద, డాక్టర్ వడియార్, మాజీ డిసిసి ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ ఉల్లా బేగ్, కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఫాసి ఉల్లాహ్ బేగ్, కొవ్వూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బుజ్జి, కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక పాత ఊర్లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం పెదపర్తికి చెందిన యలమంచిలి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో కామేష్ శర్మ, ప్రకాష్ శర్మ,కాళీ శర్మ, సతీష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ కర్తలుగా ప్రముఖ షుగర్ వైద్య నిపుణులు తాడి రామ గుర్రెడ్డి లక్ష్మీ లలిత రాణి దంపతులు,విశేష్ రెడ్డి కుటుంబ సభ్యులు వేదమంత్రాల మధ్య కళ్యాణ విశిష్టతతో ముత్యాల తలంబ్రాలతో సన్నాయి మేళాలతో కళ్యాణం నిర్వహించారు. అనంతరం చెన్నైలో ఫెలోషిప్ ఆఫ్ ది కామన్ వెల్త్ మెడికల్ అసోసియేషన్ అవార్డు అందుకున్న శుభ తరుణంలో అనపర్తి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మెన్ ఆధ్వర్యంలో వైద్యరంగంలో ఆయన చేసిన సేవల్ని ఆయన అందుకున్న అవార్డుల్ని కొనియాడుతూ ఘనంగా పూలమాలలు శాలువా జ్ఞాపక తో సత్కరించారు.

## భగవద్గీత పారాయణం

విశాలాంధ్ర - జగ్గంపేట : కార్తీక మాసం ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక శ్రీ రుక్మిణి సమేత రాజగోపాల స్వామి ఆలయంలో 108 మహిళలతో మంగళవారం భగవద్గీత పారాయణం నిర్వహించారు. యతి రాజ మండలి గోస్ట్ జగ్గంపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పారాయణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు, మాధురి రత్న అందాలు దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా 108 మంది మహిళలచే భగవద్గీత పారాయణం నిర్వహించామన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగార్రాజు, కొత్త నాగ పండు, భక్తులు పాల్గొన్నారు.

## కనువిందు చేస్తున్న చెరువు అందాలు

విశాలాంధ్ర - లింగపాలెం : మండల కేంద్రమైన లింగపాలెంలో ఈ గ్రామం నుంచి కొత్తపల్లి వెళ్లే మార్గంలోని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న పేరంటాల చెరువు అందాలను తలపిస్తున్నది. చెరువు పైభాగంలో నీటిపై నాచు జాతికి చెందిన మొక్క పచ్చ తివాసి పరిచినట్లుగా చెరువంతా విస్తరించి ఉంది. నీళ్లపై పచ్చని తివాసి పరిచినట్లుగా చెరువు పైభాగం కనువిందు చేస్తున్నది. పై భాగంలో మేఘాలు అందంగా కనిపిస్తూ ముచ్చట గొలుపుతున్నాయి.ఒక్కసారిగా ఈ అందాన్ని చూసిన వారంతా ఇది లింగపాలేమేనా! అన్నట్లుగా ఆశ్చర్య చకితులై పరవశిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఈ చెరువు దృశ్యం సినిమా షూటింగులకు ఉపయోగపడేలా ఉందని పలువురు అంటున్నారు.